నేత, నార, సబ్బు, రబ్బరు, తోలు, పేపరు, సుగంధద్రవ్యాలు, అగర్ బత్తులు, సిరా, ఇంకా అన్ని పరిశ్రమలకు కావలసిన రంగులు, రసాయనములు మావద్ద దొరకును.
ASHER & COMPANY
VADGADI, BOMBAY 9.

ఆంధ్రపత్రిక.

శ్రేష్ఠమైన రకము! వాకథరల!!
నిప్పుపెట్టెలు
మంచికమిషనుతో "స్టాండర్డు" మరియు "జాగా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE.

The Andhra Patrika, Madras, } Regd No. 1118, Vol, 34 No. 111 FRIDAY 8th AUGUST 1947 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

ఆగస్టు 15 న రాష్ట్రంలో 3 వేలమంది నిర్బంధితుల విడుదల

ఆగస్టు 14-వ తేదీ అర్ధరాత్రి వేళ బీరార్ ప్రజల కార్యక్రమ వివరణ

తాము ఇండియా యూనియన్ పౌరులమని ప్రకటించవలెనని కార్యాచరణసంఘ నిర్ణయం

నిజాంతో ఇక తమకు సంబంధంలేదని స్పష్టీకరణ

అకోలా, ఆగస్టు 5: "బీరారురాష్ట్రముమీద నిజామ్‌కు ఏవిధమయిన అధికారము ఏ రూపములోనూ ఉండకూడదు." అంటూ బీరారుకు చెందిన నాల్గుజిల్లాల పురప్రముఖులు స్వతంత్రబీరార్ రాష్ట్రసంఘాధ్యక్షుడు బ్రజలాల్ బియాని అధ్యక్షతను సమావేశమైతీర్మానించినారు.

ఆతీర్మానములో ఈవిధముగా ఉంది. "బీరార్ ప్రజాభిప్రాయవిరుద్ధముగా నూ, ఈ సంఘమువారిలో గడ తీర్మానాలకు విరుద్ధముగానూ ఇండియన్ ప్రభుత్వమువారు నిజామ్ ప్రభుత్వమువారితో ఏవిధముగానయినా, బీరార్ సమస్యను పరిష్కరించేసేట్లయితే బీరార్ ప్రజలు అంగీకరించరు. తీవ్రముగా నిరసిస్తారు."

ఆగస్టు 15 వ తేదీ దాటినతరువాత అధికారసంబంధముగా కానీ, అనధికార సంబంధముగా కానీ జరిగే ఉత్సవాలలో జాతీయ జెండాతోపాటు నిజామ్ జెండా నుఉంచేట్లయితే ఆ ఉత్సవాదులను ప్రజలు బహిష్కరించవలెనని ఈ సంఘమువారు హెచ్చరించినారు. ఇంతేకాకుండా మధ్యవరగశాసనశాసనసభాసభ్యులు ఆగస్టు 15 వ తేదీ దాటినతరువాత నిజామ్ రాజభక్తి ప్రమాణాన్ని బహిరంగసభలలో ఉపసంహరించుకోవలెను. ఈ విధముగా చేసినట్లు శాసనసభాధ్యక్షుడికి తెలియచేయవలెను. ఆగస్టు 14వ తేదిఅర్ధరాత్రిముఅప్పుడు బీరారురాష్ట్రములో అన్ని నగరాలలోనూ సభలుచేసి "ఇకనుంచి బీరార్ ప్రజలకు హైదరాబాద్ నిజామ్‌మీద భక్తిలేదు. బీరార్ ప్రజలందరనూ ఇండియన్ డొమినియన్ తాలూకుపౌరులు" అని ఒక తీర్మానము చేయవలెను.

సైనికదాడిచేసి, బీరారును నైజాంపశం చేసుకొంటుందని వ్యాపించిన అబద్ధపు వదంతులన్ని నమ్మి మోసపోకండి. ఒక వేళ అలాంటిది జరిగితే, భారత యూనియన్ అధినివేశం సహించదు. నైజాం దురాక్రమణను అరికట్టడానికి తన సర్వ శక్తులను, సాధనసంపత్తిని వినియోగించకుండానే, ఊరికే బీరారును భారతయూనియన్ వదలిపెట్టదు. భారత స్వాతంత్ర్య సముపార్జనకై మహాత్మాగాంధీ, ఆయన నాయకత్వంక్రింద పనిచేసిన నాయకులు నిర్వహించినకృషి, చేసిన త్యాగాలు, ఫలిస్తుండగా కళ్లారా చూచేభాగ్యం వారికి లభించినందులకు భారతదేశం నిజంగా అదృష్టవంతురాలు.

సింహళద్వీప స్వపరిపాలన

లండనులో గవర్నరు చర్చల ఫలితం

రక్షణ, విదేశశాఖలపై ఒడంబడికల సూచన

కొలంబో, ఆగస్టు 6: బ్రిటిషు కామన్వెల్తులో ఒకభాగంగా ఉండేపద్ధతిమీద, సింహళద్వీపానికి స్వపరిపాలన ఇచ్చే విషయాన్నిగురించి సింహళం గవర్నరు సర్ హెన్రీ మూంక్ మేసన్ మూర్ బ్రిటిషు ప్రభుత్వంలో జాలగు వారాలపాటు చర్చించి, నిన్ననే కొలంబోకు తిరిగివచ్చాడు. ఈ ప్రతిపాదనను జూన్ 18 వ తేదీ చేసిన ప్రకటనలో బ్రిటిషు ప్రభుత్వం సూచించింది. చర్చల విషయమై ఆయన ఈవిధంగా తెలియజేశాడు: సింహళానికి ఈ నూతన ప్రతిపత్తిని ఇచ్చేందుకు, పార్లమెంటు ఏరీతిగా శాసనం చేయవలసినది, ప్రస్తుతం అమల్లో వున్న ఆర్డర్ ఇన్ కౌన్సిల్‌కు ఏమేమి సవరణలు చేయవలసిందీ ముఖ్యమైన విషయాలను అక్కడ చర్చించాము. దీనిలో అనేక ప్రధానాంశాలపై నిర్ణయాలు జరిగినవి. ఇక నిర్ణయించవలసినవి. రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆమోదంతో నియమితులైన ఉద్యోగుల సర్వీసురూల్స్, పించన్ల సంగతి మాత్రమే వీటినిగురించి బ్రిటిషు ప్రభుత్వంతో సింహళమూ ఒడంబడికలు చేసుకుంటుంటవి. ఈ ప్రతిపాదనలను నూతన సింహళ మంత్రివర్గం ఆమోదిస్తుందనే విశ్వసిస్తున్నాను"

ఈ చర్చల్లో సింహళప్రభుత్వపు ఆర్థిక వ్యవహార కార్యదర్శి సర్ ఆలివర్ గుణతిలక్ కూడా పాల్గొన్నాడు.

మద్రాసు మంత్రివర్గనిర్ణయం

రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేసే విషయమై పరిశీలన?

మద్రాసు, జులై 7: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున రాష్ట్రంలో డిటెన్యూలనందరినీ బంధ విముక్తులను చేయుటకు మద్రాసు ప్రభుత్వము నిశ్చయించినట్లు తెలియుచున్నది. ఈ ప్రభుత్వనిర్ణయము ప్రకారం మొత్తం మూడువేలమంది ఖైదీలు ఆగస్టు 15 న విడుదల కాగలరు.

డిటెన్యూలలో అధికసంఖ్యాకులు ప్రజాశాంతిరక్షణ శాసనం (1947) క్రింద నిర్బంధింపబడిన కమ్యూనిస్టులు. రాజకీయ ఖైదీలనందరినీ విడుదలచేసే విషయమున ఇంకనూ ఆలోచనలు జరుగుచునే యున్నవి. డిస్ట్రిక్టు మేజస్ట్రీటులు రాజకీయనిర్బంధితులవిషయమై రిపోర్టులను పంపవలెనని ఉత్తరువులు వెళ్లినవి.

డిటెన్యూలు విడుదలవిషయమై పరిశీలన చేయుటకు నియమింపబడిన ప్రజాశాంతి రక్షణచట్ట సలహాసంఘమువారు ఇంక సమావేశమగుట అనవసరమని భావింపబడుచున్నది. ఆ సంఘమునకు అధ్యక్షుడు న్యాయమూర్తి షహబుద్దీన్-షహబుద్దీన్‌గారు పాకిస్తానుకు పోవుచున్నారు.

రాజధాని జైళ్లలో ప్రస్తుతం మొత్తం 16,000 మంది ఖైదీలున్నారు. లోగడ 2000 మందిని ఆగస్టు 15 నాడు విడుదలచేయ తీర్మానించిరి. నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశములో ఇంకొక వెయ్యిమందిని విడుదలచేయ నిశ్చయించిరని తెలియుచున్నది.

ఇండొనీషియా సమస్యపై మధ్యవర్తిత్వానికి అమెరికా సంసిద్ధంగా వున్నదని మార్షల్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 6: భద్రతామండలి ఆదేశం ప్రకారం యుద్ధవిరమణ జరిగిన డచ్-ఇండొనీసియన్ వివాదంలో మధ్యవర్తిత్వం వహించడానికి అమెరికా సిద్ధంగావున్నట్లు అమెరికా విదేశ శాఖా మంత్రి జార్జి మార్షల్ ఈ రోజు ప్రకటించాడు. రెండు పక్షాలు ఈ సూచనను అంగీకరించినంతనే, మధ్యవర్తిత్వమునకు ప్రతినిధులు పంపబడగలరని కూడా ఇతను ప్రకటించాడు.

రిపబ్లిక్ నాయకులకు వర్తమానం

బటేవియా, ఆగస్టు 6: మధ్యవర్తిత్వం వహించడానికి సిద్ధంగా వున్నానని అమెరికా పంపిన వర్తమానమును, జోగ్జకర్తాలోని రిపబ్లికన్ ప్రభుత్వమునకు తాను అందజేయు లేకపోతున్నానని మొన్ననే విడుదలఅయి, ఇంకా బటేవియాలోనే వుంటున్న రిపబ్లికన్ ఉపప్రధాని డా॥ గసీ అమెరికన్ కన్సల్ జనరల్ వాల్టర్‌పుట్‌కు తెలియజేశాడు.

అటుపైన అమెరికన్ కన్సల్ జనరల్ వాల్టర్‌పుట్, రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ సోకర్నోనూ, ప్రధాని, డా॥ షరీఫుద్దీన్‌ను సంబోధిస్తూ, అమెరికా పంపిన వర్తమానమును, బటేవియా రేడియోద్వారా వారికి తెలియజేశాడు.

నైజాంలో ఉద్యమ ప్రారంభం

హైద్రాబాద్, మధిరనగరాలలో రామానందతీర్థ, కేశవరావుగారల సత్యాగ్రహం

బెజవాడ, ఆగస్టు 7:—"హైదరాబాద్‌నగరంలో స్వామి రామానందతీర్థ, మధిరపట్టణంలో సర్దార్ జమలాపురం కేశవరావుగారు, యీరోజున సత్యాగ్రహం ప్రారంభించారు. సత్యాగ్రహ వివరాలింకేమీ తెలియలేదు."

స్టర్లింగ్ నిల్వలపై తాత్కాలికఒడంబడిక

బ్రిటిష్ ఖజానాశాఖ ప్రకటన

లండన్, ఆగస్టు 5: భారత స్టర్లింగ్ నిల్వల విషయమై బ్రిటిషు ప్రతినిధులనూ, భారత ప్రతినిధులనూ తాత్కాలిక ఒడంబడిక చేసికొనిరని వార్తను బ్రిటిషు ఖజానాశాఖవారు నేటిరాత్రి ధృవపరిచిరి. ఈ ఒడంబడిక జులై 15 తేదీ నుండి ఇండియన్ పాకిస్థాన్ ప్రతినిధులతో కూడిన ఆర్థిక కమిషను వచ్చువరకు అమలులో నుండునని ఖజానా శాఖ అధికారియొకడు చెప్పెను. ఈ కమిషను అక్టోబరులో భారతదేశమునుండి బయలు దేరునని అనుకొనుచున్నారు.

ఆల్బేనియా సరిహద్దున సైన్యసమీకరణ

గ్రీక్ వార్తాసంస్థ ప్రకటన

ఏథెన్స్, ఆగస్టు 6: ఆల్బేనియా సరిహద్దుల వెంబడిగా సైన్యాలు విపరీతంగా సమీకరింపబడుతున్నాయని, సైనిక లారీలు, ఆయుధసామగ్రి నిరంతర ప్రవాహంలాగా వచ్చి పడుతున్నాయని గత రాత్రి గ్రీకు వార్తాసంస్థ ప్రకటించింది. ఉత్తర ఎపిరస్‌లో ఉన్న గ్రీకులను బలవంతపెట్టి, వారి సహాయంతో, ఆల్బేనియా సరిహద్దు వెంకగా రక్షణ శ్రేణులను ఆల్బేనియా ప్రభుత్వం నిర్మిస్తున్నదని కూడా యీ వార్తాసంస్థ చెల్లడించింది.

బీహార్, సీ. పీ. ల గవర్నర్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 6: బీహార్ మరియు బీరార్, మధ్యరాష్ట్రాల భావిగవర్నర్లు జయరాందాస్ దౌలత్‌రామ్, మంగళదాస్ పక్వాసాలు 14-వ తేదీ రాత్రి ప్రమాణ స్వీకారం చేస్తారు.

మద్రాస్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి రద్దు?

మద్రాసు, ఆగస్టు 7: చీఫ్ సెక్రటరీ మిస్టరు స్కాట్‌బ్రూ ఆగస్టు 15 తేదీ నుంచి 1½ సంవత్సరములు శలవమీద స్వదేశమునకు పోవుచున్నారు. అంతటితో వారి ఉద్యోగకాల మంతమగును.

ప్రభుత్వమువారు చీఫ్ సెక్రటరీ పదవిని రద్దుచేయ నాలోచించుచున్నారు. కేంద్ర ప్రభుత్వంలో చీఫ్ సెక్రటరీ పదవి లేదు.

శ్రీ పుల్లారెడ్డిగారు హోం డిపార్టుమెంటు సెక్రటరీగ నియమింపబడిరి.

శ్రీ వర్గీస్‌గారు పి. దన్లియు. డి. శక్రటరీగా నియమింపబడిరి.

మిస్టరు అండరు వుడ్‌ను ఇన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసుగను, శ్రీ ఎ. వి. పాత్రోగారిని మద్రాసు పోలీసు కమీషనరుగను నియమించదమైనది.

బెంగాల్ కాంగ్రెసు, లీగ్ కార్యదర్శుల చర్చ

కలకత్తా, ఆగస్టు 7: బెంగాల్ రాష్ట్రి

[2 వ పేజీ చూడుడు]

బ్రిటనులో ఆర్థికవిపత్తు

ప్రధానిఅట్లీ ప్రతిపాదనపై కామన్సుచర్చ

లండన్, ఆగస్టు 6: బ్రిటన్‌ను ఎదుర్కొన్న ఆర్థిక విపత్తు సమస్యపై పార్లమెంటులోచర్చ ఈరోజు ప్రారంభమైనది. ప్రతికూలపక్షంతరఫున మాజీ వలస శాఖమంత్రి ఆలివర్ స్టాన్లీ ఈ చర్చను ప్రారంభించాడు.

బ్రిటన్ శాశ్వతంగా ఒక ఆదేశంపై ఆధారపడివుండి, ఆదేశమునుండి కానకలు పుచ్చుకుంటూవుండలేదు. ఈదేశపు ప్రజానీకం అందుకు అంగీకరించరు అంటూ ఆలివర్ స్టాన్లీ తన ఉపన్యాసం ప్రారంభించాడు. ఈరోజు ప్రధానమంత్రి సూచింపనున్న ఏనిబంధనపైనా ఒక సంవత్సరం క్రితమే సూచించిన బాగుండేది కాని ఆశాశంనుండి ఏదో పూడిపడుతుందని ప్రభుత్వం ఆశిస్తూ కూర్చుండి. కాలంగడుచు సరిపోతుందని అంచనావేసిన అమెరికన్ ఋణం ఒక్క సంవత్సరమైనా గడపకముందే ఖర్చయిపోయింది ఖజానాశాఖమంత్రి డా. డాల్టన్ రెండేండ్లనుండి ధనోల్బణం ఊరికే పెంచివేస్తున్నాడేగాని దీర్ఘించటంలేదు. తనకుఎంతో భద్రంగావుంటుందని ప్రభుత్వమునకు పెట్టుబడిపెట్టినవారికి, గత కొన్నివారములలో, 6 వ వంతున నష్టమైపోయింది. ఈ ఆర్థికదుస్థితినుండి ఒయ్యపడుటకు కష్టపరంపర పెదురొక్కుటకన్న గత్యంతరంలేదని మాకు తెలుసు. అమెరికానుండి దిగుమతులను నిరోధించరాదను మరితును ఆంగ్లో-అమెరికన్ ఋణపుఒడంబడికలో ఒప్పుకున్నారు. అందువలన మనందేశంనుండి కూడా దిగుమతులు చేసుకోవటానికి పిలలేకపోతున్నది. ఈపరిస్థితినుండి బైటపడుటకు మనం కృషిచేయకుండా వుండటం జాతీయంగా ఆత్మహత్యయే కాగలదు. సామ్రాజ్యప్రభుత్వమును రక్షించుకొనుటకు గాక, బ్రిటన్‌నుకాపాడుటకు ప్రభుత్వం ఏ విధానం సూచించినా మేము అంగీకరిస్తాము. అని ఆలివర్ స్టాన్లీ అన్నాడు.

అట్లీ ప్రతిపాదన

తరువాత ప్రధాని అట్లీ మాట్లాడాడు. బ్రిటన్ సాయుధ సైన్యాలను తగ్గించబోతున్నామనీ, కార్మికులు ఆవలంబించవలసిన వృత్తులను నిర్ణయించి, అజమాయిషీ చేయబోతున్నామనీ, ఆంగ్లో-అమెరికన్ ఋణపుఒడంబడికలోని కొన్ని షరతులను సడలించమని క్రోరుబోతున్నామనీ, చాల

3 వ పేజీ చూడుడు

అగస్టు 15 నుంచీ "జైహింద్" ముద్రలు

ఇండియా తపాలాశాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 6: భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం నాటినుంచీ ఇండియా తపాలా, తంతిశాఖ ఉత్తరాలన్నిటిమీదా "జైహింద్" తేదీ ముద్రలను వేయడం ప్రారంభిస్తుంది. ఈ ముద్రలలో "జైహింద్" అనే మాటలు ఇంగ్లీషులోనూ, హిందీ భాషలోనూ వుంటవని అధికార ప్రకటన తెలియజేస్తున్నది. హెడ్ పోస్టాఫీసులద్వారా ఈ ముద్రలు వివిధప్రాంతాలపు సప్లయి కాగలవు.

చెదురుగా సంఘర్షణలు ఇంకా జరుగుచునే వున్నవి

జోగ్జకర్తా, ఆగస్టు 6: సోమవారం అర్ధరాత్రినుండి యుద్ధమును విరమించవలసినదిగా డచ్ ప్రభుత్వం ఆజ్ఞాపించినప్పటికీ డచ్ సేనలు గాంబోంగ్ నుండి కరంజకన్ వైపుకు పురోగమిస్తూనే వున్నవని ఇక్కడ అంటున్నారు. వెంటనే యుద్ధవిరమణ ఉత్తరవును డచ్‌వారు ఆరుప్రదేశములలోను, రిపబ్లికనులు 8 ప్రదేశములలోను, ఉల్లఘించినట్లు ఒకరొకరిపై ఆరోపణలు చేసుకొన్నారు.

ఇండొనీసియాలోని పరిస్థితులను స్వయంగా పరిశీలించుటకు, ఐక్యరాజ్యసమితి రాయబారవర్గం తోపాటు తమ ప్రతినిధులనుకూడా పంపవలసిందని రిపబ్లికన్ ప్రభుత్వం, రష్యా, ఫ్రాన్స్, చైనా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు, పర్షియా, ఇండియా, పాకిస్థాన్, సయాం; ఫిలిప్పైన్స్, ఈజిప్టు, సిరియా, లెబనాన్, సౌదీఅరేబియా దేశాలకు ఆహ్వానంపంపినట్లు రిపబ్లికన్ వర్గాలద్వారా రూఢిగా తెలుస్తున్నది.

డచ్ విమానసర్వీసు

కరాచీ, ఆగస్టు 6: డచ్ కె. యల్. ఎం. విమానసర్వీసు స్థానికప్రతినిధి, భారతదేశంమీదనుండి డచ్ విమానాలు పోరా

(2 వ పేజీ చూడుడు)

ఆస్తి, అప్పుల పంపిణీవిషయంలో ఇండియా పాకిస్థాన్ల భేదాభిప్రాయం

స్పెన్స్ అధ్యక్షతన మధ్యవర్తి సంఘస్థాపన

మౌంట్‌బాటెన్ అధ్వర్యాన విభజనసంఘ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 6: అధికార దత్తతకు ముందు ఇప్పుడు ఏర్పడి ఉన్న విభజన సంఘం వైస్రాయి లార్డ్ మౌంటుబాటెన్, అధ్యక్షతన ఇవ్వాళ పట్టచివరి సమావేశం జరిపి ది. మొదట్లో ఇది చివర సమావేశమే అనుకున్నప్పటికీ నేటి సమావేశానంతరం రేపుకూడా తిరిగి సమావేశమయ్యే సూచనలు కనిపిస్తున్నవి.

ఈ సమావేశంలో ఆస్తి, అప్పుల పంపకం విషయమై ఉభయ డొమినియన్ల ప్రతినిధులకూ ఏవిధమైన సమాధానమూ కుదరనట్లు తెలుస్తున్నది. అందుచేత ఈ విషయాన్ని మధ్యవర్తి సంఘానికి వదలివేయవలసి ఉంటుంది.

భారత ప్రధాన న్యాయమూర్తి సర్ పాట్రిక్ స్పెన్స్ పై మధ్యవర్తి సంఘానికి అధ్యక్షులుగా ఉంటారు. ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి కానియాగారు భారత ప్రభుత్వం తరఫున సంఘసభ్యులుగా నియమింపబడ్డారు. పాకిస్థాన్ ప్రభుత్వం మరొక న్యాయమూర్తిని ఇకమీద నియమిస్తుంది.

ఈసారి విభజన సంఘం సమావేశ

(3 వ పేజీ చూడుడు)

"స్వతంత్రభారతదేశాన్ని కార్మిక-కర్షక ప్రజారాజ్యం చేయాలి"

కార్యదర్శి శంకరరావు దేవ్ హితవు

బొంబాయి, ఆగస్టు 7: "ఆగస్టు 15 వరేదీ అనంతరం, సామ్యవాద ప్రజాస్వామిక సిద్ధాంతాలపై భారతదేశాన్ని పునర్నిర్మించుటకు కాంగ్రెసుకార్యకర్తలందరూ పూనుకోవాలి. ఈ సామ్యవాద ప్రజాస్వామ్య ప్రభుత్వంలో కృషీవలులది కార్మికులదే అధికారం" అని యీ రోజున యిక్కడ గాంధీభవనంలో జరిగిన కాంగ్రెసు కార్యాలయసమావేశంలో ఉపన్యసిస్తూ అఖిల భారత జాతీయ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శంకరరావ్ దేవ్ ఉద్బోధించారు.

"ఇన్నాళ్లుగా కాంగ్రెసు తన పరమలక్ష్యంగా పెట్టుకొన్న స్వాతంత్ర్యం సిద్ధించింది. ఇక ఈ కాంగ్రెసు తత్వాన్ని విధానాన్ని కార్యక్రమాన్ని సంపూర్ణంగా మార్చివేసి నూతన పంథాలో పరిక్రాంతి సంస్థగా నిర్మించవలసిన తరుణ మాసన్నమైంది. రాజకీయ విప్లవం, సాంఘిక విప్లవం ఒకటేనని భావించకండి. మన అధికారానికి ప్రమాదం ఘటిల్లచేస్తూ మన శాంతిని విచ్ఛిన్నపరిచే దుష్పరిపాలన, అరాచకాన్ని తొలగించుకొంటూ శాంతియుత మార్గాల్లో తేలవలసింది సాంఘిక విప్లవం.

(2 వ పేజీ చూడుడు)

మాస్కో విమానాశ్రయంవద్ద విజయలక్ష్మికి ఘనస్వాగతం

మాస్కో, ఆగస్టు 6: ఘెట్టవెందటి సారిగా, స్వతంత్రభారత పతాకాన్ని ఎగరవేస్తూ, పండిట్ విజయలక్ష్మి ఎక్కిన ఇండియావిమానం మాస్కో విమానాశ్రయంవున్న కోవాలో దిగింది. దారిపొడుగునా ఈ స్వతంత్రపతాకం ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఇక్కడికూడా చాలామంది ఈ పతాకం విషయమే ఆడుగుతున్నారని విమానాన్ని నడిపిన వారిలో ఒకతను రాయిటర్ విలేఖరితో అన్నాడు. సోవియట్ విదేశాంగశాఖలో ప్రోటకోల్ శాఖ అధిపతికో పెట్కాన్ ఆమె విమానందిగగానే స్వాగతమిస్తూ ఒక గులాబీపూల సత్తిని బహూకరించాడు. ఆమెకు స్వాగతం ఇవ్వడానికి, తరింది వారుకూడావచ్చారు. బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధి రాబర్టస్, ఆతనిభార్య (రాయబారి లండన్లోవున్నాడు); కెనడా ప్రతినిధి ఫ్రాడ్; న్యూజీలాండు ప్రతినిధి బాస్వెల్; ఆతనిభార్య; ఆస్ట్రేలియన్ ప్రతినిధి వాట్ ఈజిప్టురాయబారిక సలహాదారు డా॥ మేక్లీ శ్రీమతి విజయలక్ష్మితోపాటు, ఆమె కుమార్తె చంద్రలేఖ, సలహాదారుపాయ్, కార్యదర్శి ప్రేమ్‌కిషన్; మొదలైనవారు కూడా వచ్చారు. ఆమె జలుబుతో బాధపడుతూవుండటంవల్ల వెంటనే మాస్కోలోని మెట్రోపోల్ హోటలుకు వెళ్లిపోయింది. రాయబారి భవనంలో ఏర్పాట్లు పూర్తికానంతరం కొన్నివారాలకూ ఆమె దగ్గోట్లల్లో నివుండవచ్చు. కార్యవర్గ మంతా అభినవనానికే వెళ్లారు.

అప్పులపంపిణీ

న్యూఢిల్లీ, ఆగస్టు 6: "ఆగస్టు 15 వరేదీ అనంతరం, సామ్యవాద ప్రజాస్వామిక సిద్ధాంతాలపై భారతదేశాన్ని పునర్నిర్మించుటకు కాంగ్రెసుకార్యకర్తలందరూ పూనుకోవాలి. ఈ సామ్యవాద ప్రజాస్వామ్య ప్రభుత్వంలో కృషీవలులది కార్మికులదే అధికారం" అని యీ రోజున యిక్కడ గాంధీభవనంలో జరిగిన కాంగ్రెసు కార్యాలయసమావేశంలో ఉపన్యసిస్తూ అఖిల భారత జాతీయ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శంకరరావ్ దేవ్ ఉద్బోధించారు.

ఇండియాప్రభుత్వంవారివద్దనుండి డిస్పోజల్సుశాఖద్వారా అమ్మకానికి వున్న ప్రాత సరుకు రు 10 లక్షలు విలువగలది మద్రాసు ప్రభుత్వంవారు కొనుటకు నిశ్చయించిరి.

ఆంధ్రదేశమున ప్రసిద్ధిగాంచిన మీ అభిమాన
విక్టరీ స్టోర్సు - గుంటూరున వున్నది.
దీనిని మీ రందరికోరికమీద లిమిటెడ్ కంపెనీగా రిజిష్టర్ చేయించి మీకు లక్షలాది విలువగల వస్తువులు మీకు న్యాయమైన ధరలకు అందచేస్తాము.
ఆగస్టు 15 నుంచి మెర్క్ వరధాన్యపు పౌడరులు అన్ని కొంటులలోను, ఎందరో రిజిష్టర్డు ఆర్డరు పోస్టువాక్సు 69, గుంటూరునందును దొరకును.
సాధారణ షేరు రు. 50 ప్రిఫరెన్సు షేరు రు. 100 ప్రాస్పెక్టసు ఉచితం.
రేడియోలు, మోటారుబాడులు, ఎలక్ట్రికల్ సామానుల వ్యాపారం.

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ అ. శ్రావ॥ బ॥ షష్ఠి
1947 సం॥ ఆగస్టు 8 శుక్రవారం
మ॥ షష్ఠి ప 2.41 తే ఉ 7 29 శతభిషం రా 3 54 ల 5.29 కు.

బ॥ సప్తమి ఆగస్టు 9 శనివారం
శే॥ సప్తమి ప 2-19 అష్ట ఉ 8-0 ధనిష్ఠ రా 12-23 ల తె 5-24 కు.



ఆంధ్రపత్రిక

సర్వజిత్ సం॥ అ. శ్రావ॥ బ॥ షష్ఠి
శుక్రవారము

బ్రిటన్-ఈజిప్టు తగాదా

భారతదేశమునందలి బ్రిటిషు సేనల ఉపసంహారము ఈ సంవత్సరాంతము లోపునే పూర్తియగును. బర్మా ప్రజలకు పరిపాలనాబాధ్యతను యావత్తు అప్పగింత పెట్టుట జరిగిన వెంటనే ఆ దేశమునందున్న బ్రిటిషు సేనల ఉపసంహారము ప్రారంభమగును. బ్రిటిషు కామన్సుసభలో ఇటీవల బర్మా, భారతదేశ సమస్యలపై చర్చజరిగిన సందర్భములలో ప్రధాని అట్లీ ఈ విషయములను తెలిపియుండెను. ఒకదేశమున మరొకదేశపు సేనలనుంచుట అంతర్జాతీయ రాజకీయములం దంతగ హర్షింపబడుటలేదని, దేశకాల పరిస్థితులకు, భావములకు విరుద్ధముగనున్నదని, అట్టి పరప్రభుత్వసేనలు ఆయా దేశములనుండి ఉపసంహరింపబడిన ఉత్తమముగ నుండునని బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్ట్ బెవిన్ గతసంవత్సరము ఈజిప్టుపై కామన్సుసభలో జరిగిన చర్చకు సమాధాన మొసగుచు ప్రకటించెను.

బర్మా, సింహళ, భారతదేశములకు తక్షణము అధినివేశ ప్రతిపత్తి నిచ్చుటకు, మలయాలో ఫెడరల్ పద్ధతిన మలయా సమితిని స్థాపించుటకు నిర్ణయించుకొని, ఆ నిర్ణయమును అమలుజరుపుట కారంభించి .బ్రిటిషుప్రభుత్వము మధ్య ఆసియా, ఆగ్నేయాసియాలలో ఎంతకాలముగనో అపరిష్కారముగ నున్న ముఖ్యసమస్యలు పరిష్కారమైనవి. కాని సమీప, మధ్యప్రాచ్యసమస్యలిప్పటికిని, సత్వర, సంతృప్తికరముగ నుండగల, పరిష్కారమునకు సాధ్యముగాకున్నవి. అట్టి సమస్యలలో ఈజిప్టు, పాలస్తీనా సమస్యలు ప్రధానమైనవి. ఈ రెండు సమస్యల పరిష్కారబాధ్యత ఐక్యరాజ్యసమితి భద్రతామండలి వహింపవలసి యున్నది.

పాలస్తీనాపై ఈ సంవత్సరారంభమున ఐక్యరాజ్యసమితి చర్చ జరిపి, విషయనిరసనకు ఒక ప్రత్యేక కమిటీని నియమించెను ఆ కమిటీ విచారణజరుపుచున్నది. కాని ఇందువలన పాలస్తీనా పరిస్థితులు కుదటబడలేదు. యూదుల దౌర్జన్యచర్యలు నానాటికి తీవ్రతరమగుచున్నవి. ఈ కమిటీ విచారణ పాలస్తీనా సమస్య పరిష్కారమునకు ఉపయోగపడునో, లేక ఇతర కమిటీల నివేదికలవలె నే పాలస్తీనా చారిత్రగ్రంథములసంఖ్య నెక్కువ చేయుటకు మాత్రమే తోడ్పడునో చూడవలసియున్నది.

పాలస్తీనా సమస్య ఈ స్థితిలో ఉండగ ఈజిప్టు ప్రభుత్వము 1936 బ్రిటన్-ఈజిప్టు ఒడంబడికను రద్దు చేయవలసినదని, ఈజిప్టు భూభాగమునుండి, వైల్ లోయ ప్రాంతమునుండి బ్రిటిషు సేనలు వైదొలగునట్లు చూడవలసినదని, సూడాన్ లో ఉన్న ప్రస్తుత బ్రిటిషు ప్రభుత్వ పరిపాలనమునకు స్వస్తి చెప్పవలెనని భద్రతా మండలిని కోరెను. ఈజిప్టు ప్రతిపాదనపై భద్రతామండలిలో ఈజిప్టు ప్రధాని నొక్రోషీపాషా బ్రిటిష్ ప్రతినిధి కాడోగన్ వాదములో లోగడ విదితమగానట్టి కొత్త అంశము లేమియు లేవు. 1956వ సంవత్సరములోపుగ 1936 ఒడంబడికను సవరింపవలసినదని బ్రిటిషుప్రభుత్వమును కోరుటకైనను ఈజిప్టుప్రభుత్వమునకు అధికారములేదని బ్రిటిషు ప్రతినిధి ప్రకటించెను. ఆ ఒడంబడిక ఐచ్ఛికముగ జరిగినది కాదనియు, బ్రిటిషు పటాలములు ఈజిప్టులో ఉండగ, ఈజిప్టు ప్రభుత్వముపై ఒత్తిడితెచ్చి ఒడంబడికపై ఈజిప్టు ప్రతినిధి సంతకము చేయించిరని ప్రధాని నొక్రోషీ పాషా వాదించెను. యుద్ధము జరుగుచుండగా, బ్రిటన్ ఈజిప్టు రాజు పరూక్‌పై ఒత్తిడితెచ్చి, రాజమందిరముపై బ్రిటిషు సైనిక దళముల నడిపి మంత్రివర్గమును మార్పించిన ఉదంతము ఇప్పటికి ఈజిప్షియనులకు తమస్వాతంత్ర్యమెంత వాస్తవమైనదో అనుటకు ణము జ్ఞాపకము చేయుచునే యుండును. పరప్రభుత్వ సేనలు దేశమున నున్నంతవరకు ఆ దేశము స్వాతంత్ర్యమును పొందినదనుటకు వీలులేదు. ఈజిప్టునుండి బ్రిటిషు సేనల ఉపసంహారము విషయమున ఉభయప్రభుత్వములకు సమాధానము కుదిరినది. కాని బ్రిటన్-ఈజిప్టు ఒడంబడిక సవరణకు గత సంవత్సరము జరిగిన సంప్రతింపులు సుడాన్ భవిష్యత్తు విషయమై సమాధానము కుదరనందున విఫలమైనవి.

సుడాన్ ఈజిప్టు అంతర్భాగమని చరిత్ర ధృవపరచుచున్నది. ఆ దేశమును ఈజిప్టులో చేర్చుటకు బ్రిటిషువారికి అభ్యంతరములేదని విదేశాంగ మంత్రి బెవిన్ తెలిపియుండెను. కాని స్వయంనిర్ణయ సూత్రమును పురస్కరించుకొని బ్రిటిషుప్రభుత్వము సుడాన్ ప్రజల అభిమతము ననుసరించి ఈసమస్య పరిష్కారము కావలెనని వాదించుచున్నది. సుడాన్ విషయమై బ్రిటిషు ప్రభుత్వ విధానము ఏ మాత్రము మార్పు చెంద లేదని, భద్రతామండలిలో బ్రిటిషు ప్రతినిధి, గత అక్టోబరులో కామన్సు సభలో బ్రిటిషు ప్రధాని చేసిన ప్రకటనలు స్పష్టము చేసినవి.

ఈ పరిస్థితులలో భద్రతామండలి నిర్ధారణగ ఒక తీర్మానమును చేయలేదు. భద్రతా మండలి నిర్ణయము ఈజిప్టుకు అనుకూలముగ ఉండదనియే చెప్పవచ్చును. అట్టి సందర్భమున తిరిగి ఈజిప్టు బ్రిటనుతో రాయబారముల ప్రారంభింపవలసి యుండునని ఈజిప్టు రాజకీయవేత్త ఒకరు సూచించెను.

భద్రతామండలి ఈజిప్టు కోరికలన్నింటిని మన్నింపవచ్చును; మన్నింపలేక పోవచ్చును. కాని సుడాన్‌లో ఐక్యరాజ్యసమితి కమిషన్ పర్యవేక్షణక్రింద ప్రజాభిమతమును తెలుసుకొని ఆప్రకారమీ సమస్యను పరిష్కరింపవలెనని సూచింపవచ్చును. అయితే ఒక రాజ్యాంగ తంత్రజ్ఞుడు తెలిపినట్లు "ఈజిప్టు వాదము కేవలము నైతికసూత్ర, సిద్ధాంతములపై ఆధారపడియున్నది; బ్రిటిషు వాదము ప్రధానముగ న్యాయశాస్త్రము, చట్టనియమములపై ఆధారపడియున్నది; భద్రతామండలి రాజకీయ హేతువులను గమనించి నిర్ణయము చేయును." ఇట్టి పరిస్థితులలో న్యాయము జయమగుట కవకాశము లేదు.

సంస్థాన ప్రజల్లో రాజకీయ చైతన్యం

కొల్లాపూర్ ప్రజలకు పట్టాభి సందేశం

కొల్లాపూర్, ఆగస్టు 6: "కొల్లాపూర్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరి దాన్యతాయుత స్థానిక స్వపరిపాలన మేర్పరుచుకోవడమే తమ అభిమతమని కొల్లాపూర్ ప్రజలు స్పష్టంగా ప్రకటించారని, తిరువాన్కూరు, హైదరాబాదు పాలకులు ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా స్వతంత్రత ప్రకటించదలిస్తే, ఏకవ్యక్తి అభిప్రాయాన్ని తిరస్కరిస్తూ అక్కడి ప్రజలు యావన్మంది చలో, చమాచేశారా జ.పి ఆందోళన చేస్తున్నట్లుగానే, కొల్లాపూర్ ప్రజలుగూడా తమ అభిప్రాయం "వ్యక్తం చెయ్యాలి," అని అఖిల భారత సంస్థాన ప్రజామండలి అధ్యక్షులు శ్రీ॥ పట్టాభి సీతారామయ్యగారు కొల్లాపూరు ప్రజలను ఒక సందేశంద్వారా ఉద్బోధించారు.

"శాంతియుత సక్రమ మార్గాన ప్రజలలో చైతన్యం కలిగించవలసి సంస్థానాల్లో ఈవారు చెయ్యవలసిన పని. ఒక సమయంలో-భగవంతుడా అవసరం కల్పించ దనుకుంటాను-అహింసా సమరంద్వారానైనా ప్రజాభిప్రాయాని కనుగుణంగా మన లక్ష్యాన్ని మనం సాధించి తీరాలి." అని కూడా ఆయన ఆంధ్రదేశంలో అన్నారు.

మైసూరు సంస్థానంలో ప్రజోద్యమ ప్రారంభం?

ఆగస్టు 7 న కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

బెంగుళూరు, ఆగస్టు 6: "సంస్థానాల లోకమాదిరి రాజ్యాంగాన్ని లయారుచేసి పెట్టమని సంస్థాన ప్రజలు రాజ్యాంగ పరిషత్తును కోరవచ్చు. అల్లాంటి రాజ్యాంగం నరేంద్రుల ఆమోదం పొందవలసి ఏమీ కష్టం ఉండదని నా ఉద్దేశం" అని రాజ్యాంగపరిషత్సమావేశం నుండి తిరిగి వచ్చిన మైసూరు సంస్థాన కాంగ్రెసు అధ్యక్షులు చెంగల్రాయరెడ్డిగారు ప్రకటించారు.

మైసూరు ఆంతరంగిక సమస్య ఇంకా తేలలేదనీ, ప్రజల వాంఛలను ప్రస్తుత ప్రభుత్వం తీర్చలేకపోయిందనీ చెప్పి ప్రజాభిప్రాయాన్ని ఆలక్ష్యం చేస్తే సంఘర్షణ తప్పదని కూడా ఆయన హెచ్చరించారు.

ఆగస్టు 15 వ తేదీన అన్ని నిషేధాజ్ఞలనూ రద్దుచేసి రాజకీయఖైదీల నందరినీ విడుదల చెయ్యాలని ఆయనకోరారు.

దివానుతో సంస్థాన కాంగ్రెసు ప్రతినిధులు జరిపిన సంప్రతింపులను ప్రస్తావించి అవి ఇంక ముగిసినట్లేనని అందుచేత లక్ష్యసాధనకై సంస్థాన కాంగ్రెసు ప్రజోద్యమ ప్రారంభానికి అనుమతించక తప్పదనీ కూడా ఆయన అన్నారు.

మైసూరు కాంగ్రెసుకార్యవర్గం ప్రజోద్యమ ప్రారంభ నిర్ణయం చెయ్యడానికి లేదు సమావేశమయి, ఆలోచించి, అఖిల మైసూరు కాంగ్రెసు కమిటీని ఆగస్టు 9 వ తేదీన సమావేశపరుస్తుంది.

స్టాఫర్డ్ క్రిప్స్ బర్మా ప్రయాణము

లండన్, ఆగస్టు 6: బ్రిటిషు వాణిజ్య శాఖామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్, క్రిప్స్ పత్నితో, ఆయన వ్యక్తిగత సిబ్బంది, బర్మా కాలాన్యాలయాధికారి సర్ గిబ్బన్స్, ఆగస్టు మాసాంతములోగా బర్మాకు వెళుతారని, రాంగూన్‌లో ఊంటూరనీ బర్మా కాలాన్యాలయ సమాచారవల్ల గ్రహింపబడుతూఉంది.

యుసా సోదరుని అరెస్టు

రంగూన్, ఆగస్టు 6: బర్మా మాజీ ప్రధానమంత్రి డాక్టర్ సోదరుడు యూసో ఇంటిని కిందటిరాత్రి పోలీసులు చాడీపై రహస్యముగా అరెస్టుచేసినారు. సోదరుణ్ణి బయటలోనుంచి పారిపోయేట్లు చేయడానికి జపులు అధికారులసహాయపడ్డారనికి వ్యూహము చన్నదనన్నాడనే అనుమానముమీద అరెస్టుచేసినారు. ఇటీవల జరిగిన హత్యలవిషయమై యుసో జపాను మిలటరిని పోలీసుల అధికారిని (రుయ్ ఖయిదీరు) అరెస్టుచేసినట్లుగా యాంగోజిన అధికారప్రకటనము అయింది. రంగూన్ లోనూ ఇంకా అయాజిల్లాలలోనూ కొంతమంది బర్మా పోలీసులను కూడా అరెస్టు చేసినారు.

[illegible] సంస్థాన సంక్షోభాన్ని [illegible] నలప్రయోగం

పటేల్ ప్రత్యేకశ్రద్ధ: త్వరలో శాంతిఏర్పడేసూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 6: బాంబాయిలో మత సంబంధమైన చెలరేగిన 12 గంటలలోగా, శాంతి నెలకొనునట్లు, రాజ ప్రతినిధి ప్రత్యేక పోలీసుబలగాలు రంగంలో ప్రవేశించి పరిస్థితి అదుపులోకి తెచ్చినవని, రాష్ట్రపతి గవర్నరు సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు పటేల్‌ను సహకరించ వలసిందిగా కోరినట్లు తెలుస్తున్నది. సంస్థానం యావత్తూ పూర్వస్థితిలో శాంతి నెలకొల్పుతున్నదనీ తెలుస్తున్నది. ఇంకా కొన్ని దళాలు అక్కడికి బయలుదేరినట్లు.

లాహోరులో ప్రత్యేక విచారణ సంఘం

లాహోరు, ఆగస్టు 6: మత కలహాలవల్ల ఉత్పన్న మవుతున్న కేసులను సత్వరంగా విచారించడానికి సంబంధించి గవర్నరు ఒక ప్రత్యేక విచారణ సంఘాన్ని ఏర్పరిచారు.

ఆ సంఘానికి ఆర్. ఇ. సి. గ్రాడ్ అధ్యక్షులు కాగా, మాలిక్ ఖతేఖాన్, సర్దార్ భగత్ సింగ్ గారు సభ్యులుగా నియమింపబడ్డారు.

హత్య, నాశ్యాప్రయత్నం, గృహదహనాలు మొదలైన నేరాలకు సంబంధించినవీధుకేసులను ఇంతవరకూ నమోదు చేసి అప్పజెప్పారు. ఈ సంఘం సత్వర విచారణకోసం పంజాబ్ స్పెషల్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయవలసిందిగా ఏర్పడింది.

జలంధర్‌లో గత రాత్రి రెండుబాంబులు పేలాయనీ, కాని ఎవ్వరికీ ప్రమాదం జరగలేదనీ తెలుస్తున్నది. పోలీసు బలగాలు ఆచోటికి తిన్నగా వెళ్ళడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

లాహోరులో ఒకవ్యక్తి కత్తిపోటుకు గురి అయ్యాడు. భగవాన్ పురా అనే గ్రామాలలో ఒక ఇల్లు తగలబెట్టబడింది. భదీగేటువద్దకూడా కొన్ని ఇళ్లు తగలబెట్టబడ్డాయి. బండిలో వస్తున్న కొందరు స్త్రీలపై భిన్నమతవర్గంవారు రాళ్లవర్షంకురిపించగా స్థానిక పోలీసులు దురాక్రమణకారులపై కాల్పులు జరపవలసి వచ్చింది.

లాల్‌పూరు సంఘర్షణలు

దుర్మార్గులు రెండు బాంబులు విసరడంవల్ల కొందరికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

దీంతో భావనాబజారులో కత్తిపోట్లు ప్రారంభమయ్యాయి. ఇప్పటికి ఎనమండుగురు ఆస్పత్రులలో చేరారు. 36 గంటల కర్ఫ్యూ ఉత్తరవు జారీఅయింది. అధికారరీత్యా పరిస్థితి అదుపులో ఉన్నట్లే ప్రకటింపబడింది.

కలకత్తాలో రక్షణసన్నాహాలు

పరిణామాలలో ఎక్కడ ఏ ప్రమాదం చెలరేగినా వెంటనే రంగంలోకి నాంచి వెళ్ళడానికి సరిగ్గా ప్రదేశాలన్నింటిలోనూ పోలీసు దళాలను కాపుంచినట్లు పశ్చిమ బెంగాలు ప్రధాని పి. సి. ఘోషు నేడొక పత్రికా సమావేశంలో చెప్పడం జరిగింది.

అవసరమయితే తీసుకోవలసిన చర్యలనుగూర్చి ప్రొఫెసరు బెంగాలు ప్రభుత్వ ప్రతినిధులు నేడొక సంయుక్త సమావేశంలో చర్చించినట్లు తెలుస్తున్నది. ఇందులో పాల్గొన్నవారు శ్యామా ప్రసాద్ ముఖర్జీ (తూర్పు బెంగాలు మంత్రి శరత్చంద్ర సుహ్రవర్దీ, ఘోష్ ప్రభృతులు పాల్గొన్నట్లు తెలుస్తున్నది. ఉభయపక్షాలూ దేశశాంతిభద్రత కంగీకరించి పరిస్థితి సంఘర్షణానికి దారితీయకుండ ఉంటామని ఒప్పుకున్నారు. కాబట్టి కలహాల కారణాలు తగ్గుతాయని ఆశించవచ్చు. అవకాశం లేదోయనా దురదృష్టవశాత్తూ సంభవించేట్లయితే వెంటనే అణచివేయవలసి ఉంటుందనీ అవసరమైన చర్యలన్నింటినీ ఉభయ ప్రభుత్వాలూ పరస్పరం సంప్రతించి చేస్తామనీ ఘోషుగారు అన్నారు.

పాకిస్థాన్ పరిషత్తు, తూర్పుబెంగాల్ హిందూ, కాంగ్రెసు నాయకుల ప్రయాణం

కలకత్తా, ఆగస్టు 6: తూర్పుబెంగాల్ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుడు కిరణ్ శంకర్ రాయ్, తోటి సభ్యులు హిందూ సభ్యులు, చక్రవర్తి రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో పాల్గొనేనిమిత్తం నిన్న కరాచీకి వెళ్ళినట్లెరిగిస్తారు.

పశ్చిమ బెంగాలు రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలలో అధికారం ముస్లిం లీగు పక్షమైనందున తూర్పు బెంగాలు పశ్చిమ బెంగాలు ప్రభుత్వ ప్రతినిధులు నేడొక సంయుక్త సమావేశంలో చర్చించినట్లు తెలుస్తున్నది. ఇందులో పాల్గొన్నవారు శ్యామా ప్రసాద్ ముఖర్జీ (తూర్పు బెంగాలు మంత్రి శరత్చంద్ర సుహ్రవర్దీ, ఘోష్ ప్రభృతులు పాల్గొన్నట్లు తెలుస్తున్నది. ఉభయపక్షాలూ దేశశాంతిభద్రత కంగీకరించి పరిస్థితి సంఘర్షణానికి దారితీయకుండ ఉంటామని ఒప్పుకున్నారు. కాబట్టి కలహాల కారణాలు తగ్గుతాయని ఆశించవచ్చు. అవకాశం లేదోయనా దురదృష్టవశాత్తూ సంభవించేట్లయితే వెంటనే అణచివేయవలసి ఉంటుందనీ అవసరమైన చర్యలన్నింటినీ ఉభయ ప్రభుత్వాలూ పరస్పరం సంప్రతించి చేస్తామనీ ఘోషుగారు అన్నారు.

గోదావరి జిల్లాలలో ధాన్యంరవాణా నిషేధం

ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, ఆగస్టు 7: తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలలో, అధికారుల అనుమతి లేకుండా ఒక గ్రామమునుంచి మరొక గ్రామమునకు ధాన్యమును రవాణాచేయుటను ప్రభుత్వము నిషేధించినది. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించినవారిని అరెస్టుచేసి కోర్టులో విచారణకు పెట్టుటయేకాక, ప్రభుత్వమువారు నేరస్తుల ధాన్యమును, గోనె సంచులతో సహా స్వాధీనపరచుకొందురు.

రేషనింగ్ ఉన్న చోట్లకు అవసరంగా రవాణా అగు ధాన్యమునకును, ప్యాక్టరీకి పోవు ధాన్యమునకును ఈ నిబంధన వర్తించదు.

రాష్ట్రంలో ధాన్యసేకరణ

మద్రాసు, ఆగస్టు 7: జూలై 24 నాటికన్న, జూలై 31 నాటికి ధాన్యసేకరణ తృప్తికరముగా నున్నది.

ప్రభుత్వమువారి బోనస్ స్కీం బాగుగా పనిచేయుచున్నదని తెలియవచ్చున్నది.

జూలై 24 తో అంతమైనవారం ధాన్య సేకరణ 21,247 టన్నులు. జూలై 31తో అంతమైన వారమున 25,182 టన్నులు.

జూలై 24 నాటికి నిలవధాన్యము 184235 టన్నులు జూలై 31 నాటికి 18680 టన్నులు.

పెయ్యిలన్నుల గోధుమలు, 5000 టన్నుల బియ్యము సింధునుంచి వచ్చునన్నది. గోధుమలపిండి వచ్చుచున్నది. ఎయ్యం మాసాంతంలో వచ్చును.

టునీసియాలో సమ్మె దాడులతో సైనికసంఘర్షణ

బ్యూనస్, ఆగస్టు 7: అధికవేతనాల కోసం, మొన్న సోమవారంనుండి సమ్మె సాగిస్తున్న సమ్మెదారులకు, ప్రభుత్వ సైనికులకు కడచిన రాత్రి సంఘర్షణ ప్రారంభమై, పరస్పర ఘర్షణ రూపం అనతికాలంలోనే యుద్ధరంగంగా మారింది. తత్ఫలితంగా 40 మంది మరణించారు, దాదాపు 100 మంది తీవ్రగాయాలైనారు." అని యీరోజున ఫ్రెంచి ప్రభుత్వం అధికారరీత్యా ప్రకటించింది.

ఈ సందర్భంలో, సాయుధులైన 60 మంది సమ్మెదారులను పోలీసులు అరెస్టు చేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిందట. సమ్మె కడచిన రాత్రి సమాప్తమైనట్లుగూడా ట్యూనీషియాలోని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించాడు.

భారత అధినివేశద్వయ శాంతి భద్రతా రక్షణ

బ్రిటిష్ సైనికులు అభ్యంతరకారని పార్లమెంటులో ప్రకటన

లండన్, ఆగస్టు 6: "ఇండియాలో శాంతిభద్రతా రక్షణ బండియా ప్రభుత్వ బాధ్యతగానూ, పాకిస్థాన్‌లో శాంతిభద్రతా రక్షణ పాకిస్థాన్ ప్రభుత్వ బాధ్యతగానూ ఉండును. ఆంతరంగిక సంక్షోభము లేనట్లుగా జరిగినప్పుడు సౌన్యం కలిగించుకొనుటకు బ్రిటిషు సైనికులు అభ్యంతరాలు అని బ్రిటిషు పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానమొసంగిన రక్షణ శాఖ మంత్రి ఆల్బర్టు అలెగ్జాండర్ గారు చెప్పిరి.

ఆగస్టు 15 తేదీ లగాయితు భారతదేశమునుండి బ్రిటిషు సైనికుల ఉపసంహరణము పూర్తిగా జరుగువరకు భారతదేశములో నుండు బ్రిటిషు సైనికులు నిర్వహించవలసిన పాత్ర యెట్టిదిగా నుండును?" అని కార్మికపక్ష సభ్యుడు జోసెఫ్ బిన్స్ గారడిగిన ప్రశ్నకు సభానంగా రక్షణ శాఖ మంత్రి పైవిధంగా చెప్పెను.

స్వాతంత్ర్యోత్సవ కార్యక్రమం

(1 వ పేజీ తరువాయి)

మన్సిలీగ్ కార్యదర్శి, కాంగ్రెసు కార్యదర్శి నిన్నటిదినం సమావేశమై, స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్నిగురించి చర్చించారు.

తమ తమ బెంగాల్ భూభాగాలలో అల్పసంఖ్యాకుల హక్కుల సంరక్షించవలసిన అవశ్యకతనుగురించి ఉభయులు ఒక సమాధానానికి వచ్చారు.

ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని సూచిస్తూ తూర్పు బెంగాలు రాష్ట్ర లీగ్ సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఆ నాడు పాకిస్థాన్ జాతీయపతాకమునాని, లీగ్ పతాకమునాని ప్రతిష్ఠించాలని, నిషేధపు టుత్తర్వులు అమలులో లేనిచోట్ల ప్రత్యేకంగా ప్రార్థనసభలు ఏర్పాటుచేయాలని, యింటింట జెండాలు వెలిగించాలని యీ తీర్మానంలో సూచించబడింది.

భూమిశిస్తు రెమిషన్

బొంబాయి, ఆగస్టు 6: భారతస్వాతంత్ర్యోత్సవ సందర్భమున, బొంబాయి రాష్ట్రములో వసూలగు భూమిశిస్తులో 100 కి 15 వంతులు రెమిషను యిచ్చు సూచన దొరకటి బొంబాయి ప్రభుత్వమువారి ఆలోచనలో నున్నదని తెలియుచున్నది. ఈ రెమిషను జిరాయితీదార్లకు సంక్రమింపజేయబడును. అ. ప్రె.

ఇండోనీసియా రిపబ్లికన్ ప్రభుత్వ సమావేశం

బటేవియా ఆగస్టు 7: తాను మధ్యవర్తిత్వం వహిస్తానని అమెరికా పంపిన వర్తమానమును బటేవియాలోని అమెరికన్, కన్సల్-జనరల్ వాల్టర్ పుట్ రేడియోద్వారా జోగ్జకర్తాలోని రిపబ్లికన్ ప్రభుత్వమునకు అందజేశాడు. రిపబ్లికన్ మంత్రివర్గం ఈరోజు చమావేశమై ఈవర్తమానమునుగురించి ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ప్రధాని పరీవుద్దీన్, ఈరోజు జోగ్జకర్తాలో మాట్లాడుతూ, అమెరికన్ సూచనను తన ప్రభుత్వం సంతోషపూర్వకంగా అంగీకరిస్తుందని తను ఆశిస్తున్నానన్నాడు. ఐక్యరాజ్యసమితిద్వారా ఒక మధ్యవర్తి సంఘమును పంపించి, ఇండోనీసియా సమగ్రమను శాశ్వతంగా పరిష్కరించేటలు ప్రోత్సహించమని తాము అమెరికాను అర్థిస్తామనికూడా ఆయన అన్నాడు.

ఇండోనీసియా పట్ల నిజాం ప్రజల సానుభూతి

హైద్రాబాదు, ఆగస్టు 7: 'ఇండోనీసియా స్వాతంత్ర్యసమర సంఘము' వారి యాజమాన్యమున నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో, యుద్ధ విరమణ ఉత్తర్వులను అతిక్రమించిన డచ్చిప్రభుత్వమువారి చర్యను ఖండించుచూ తీర్మానము చేయబడెను.

ఆస్ట్రేలియా అంగీకారం

కాన్బెర్రా, ఆగస్టు 7: డచ్చి-ఇండోనీసియా వివాదాన్ని పరిష్కరించే విషయంలో అమెరికాతో కలిసి మధ్యవర్తిత్వాన్ని నెరపడానికి ఆస్ట్రేలియా అంగీకరించినట్లు జోగ్జకర్తా రేడియో అధికారులార్యకరంగా ప్రకటించింది.

డచ్చి-ఇండోనీసియా వివాద పరిష్కారానకు కేవలం రాజీ రాయబారాలు గాక ఉభయదేశ ప్రతినిధులతో సహా మధ్యవర్తిత్వం నెరపాలని భద్రతా సంఘం సూచించినట్లు తెలుస్తోందని, యీ సూచనను ఆధారంగా తీసుకొని, అమెరికాతో కలసి మధ్యవర్తిత్వానికి ఆస్ట్రేలియా అంగీకరించిందని జోగ్జకర్తా రేడియో తెలియజేశింది.

ఇండియా మంత్రి పదవికి ఉద్వాసన

లండన్, ఆగస్టు 6: ఆగస్టు 15 న ఇండియా, పాకిస్థాన్‌లకు అధికారం సంక్రమించనుండంతో, బ్రిటిషు మంత్రివర్గంలో జరుగనున్న మార్పులనుగూర్చి వచ్చేవారంలోగా బ్రిటిషుప్రభుత్వం ఒక అధికారిక ప్రకటన చెయ్యవచ్చు. ఆనాటితో ఇండియా ఆఫీసుశాఖదండంబ్లు ధానితోపాటు ఇండియా మంత్రిపదవికూడా రద్దు అవుతుందని రాయిటర్ రాజకీయవిలేఖరి ఫ్రేజర్ వెయిటన్, తెలియపుతున్నాడు.

ఇప్పుడు ఇండియా, బర్మాలకు సహాయ కార్యదర్శిగా ఉంటున్న ఆర్థర్ హెండర్సన్, ఇండియా, పాకిస్థాన్, బ్రిటనులకు సంధానకర్తగా పనిచేసేందుకు కామన్వెల్తు రిలేషన్సుమంత్రిగా నియమింపబడతాడు. ఇప్పుడు, ఇండియా బర్మాల మంత్రిగా ఉంటున్న లార్డ్ లిస్టోవెల్ ఇకమీద బర్మాకుమాత్రమే మంత్రిగా ఉంటాడు. కామన్వెల్తుమంత్రి అయినప్పటికీ ఆర్థర్ హెండర్సనే బర్మాసహాయ కార్యదర్శి విధులను కూడా నిర్వహిస్తూ ఉంటాడు.

కామన్వెల్తు కార్యాలయ కేంద్రాధిపత్యం ఇప్పటి కామన్వెల్తుమంత్రి లార్డ్ అడిసన్, అధీనంలోనే ఉంటుంది. ఆయనను సహాయ కార్యదర్శిగా ఆర్థర్ జి. బాటమ్లీ ఉంటాడు.

'వైస్రాయి' శబ్దానికి స్వస్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 6: ఆగస్టు 15 వ తేదీన భారత ప్రతినిధులు అధికారం స్వీకరించిన తిరుణంనుంచీ పూర్వం వాడుకలోఉన్న వైస్రాయి భవనం, సిమ్లా వైస్రాయి నివాసం, ఇత్యాది వ్యవహారాలన్నీ రద్దుఅవుతాయి. ఇకమీద జరగవలసిన ఉత్తరప్రత్యుత్తరాలు 'గవర్నమెంటు హౌసు, న్యూఢిల్లీ' అనీ, 'గవర్నరు జనరల్ నివాసం, సిమ్లా' అనీ వ్రాసి జరుపుకోవాలి. ఈ మార్పు నామకరణం ఆనాటి నుంచీ అమలులోకి వస్తుందని ఇవ్వాళ విడుదలైన ప్రభుత్వ ప్రకటన తెలుపుతోంది.

కాశ్మీర్‌లో ప్రజాభిప్రాయమే పరమశాసనం కాగలదు

సంస్థాన భవితవ్యంపై గాంధీజీ ప్రసంగం

వా, ఆగస్టు 5: మూడురోజులు కాశ్మీరులో ఉన్నతర్వాత మహాత్మాగాంధీ నేటిప్రార్థనానంతర ప్రసంగంలో ప్రథమ పర్యాయం కాశ్మీర్ ప్రస్తావన తెస్తూ ఆగస్టు 15 న జమ్మాయికాశ్మీరీత్యాచూస్తే కాశ్మీర్ జమ్మూసంస్థానాలు స్వాతంత్ర్యం పొందవలసి ఉన్నప్పటికీ అవిఅల్లా కలకాలం ఉండిపోలేవనీ ఏదో ఒక డొమినియన్‌లో తప్పక చేరవలసి ఉంటుందనీ అన్నారు.

"కాశ్మీర్‌లో ప్రజాభిప్రాయమే పరమశాసనంగా పరిగణింపబడుతుందని చెప్పడానికి నే నెంతమాత్రమూ వెనుదీయను. ఈసత్యాన్ని కాశ్మీర్ ప్రభువంశపులు నిస్సంశయంగా అంగీకరించారని తెలియజేసేందుకునాకు చాలా సంతోషంగా ఉన్నది" అనికూడాఆయనఅన్నారు.

తర్వాత అమృతసర్ సంధిని గూర్చి చెప్పుతూ ఆయన ఇల్లా అన్నారు.

"ఆ సంధి కేవలం క్రయదస్తావేజు వంటిది. అది ఆగస్టు 15 న రద్దు అయిపోతుందని అనుకుంటున్నాను. సంధి రద్దు అయినతర్వాత ఆ సంస్థానాలు బ్రిటిషువారికి చెందాలా ఇండియాకు చెందాలా అన్నదే ఇప్పటికి సమస్య. న్యాయశాస్త్ర నిదర్శనాలు పుచ్చుకుని తన్నన భిన్నులు చెయ్యవలసిందే కాశ్మీర్ జమ్మాల భవితవ్యం నిర్ణయించవలసిన అంతిమ ప్రజాభీష్టానికి విడిచిపెట్టడమే శ్రేయస్కరమని సామాన్య లోకజ్ఞానం తెలుపుతుంది. ప్రజాభిప్రాయం నిర్ణయించడం ఎట్లాగన్నది న్యాయపరిధి రావలసిన ప్రశ్నే! దానిని ఉభయ డొమినియనూ, కాశ్మీర్ ప్రజలూ, మహారాజా కలిసి పరిష్కరిస్తారని అనిస్తున్నాను.

ఈ నలుగురూ ఒక సంయుక్త నిర్ణయానికి రాగలిగితే పరిస్థితి సుగమం కాగలదు. ఇంతకూ కాశ్మీర్ ఒక పెద్ద సంస్థానం మాత్రమే! మొత్తం భారతదేశంలో దానికి అత్యున్నత రాజకీయ ప్రాముఖ్యం కూడా ఉన్నదేమో! ఇంత మాత్రానికి ఇది ప్రక్కనున్న డొమినియన్లతో సంబంధం లేకుండా స్వతంత్రంగా ఉండగలగడం సాధ్యమైన విషయంకాదు.

తర్వాత రక్షణార్థుల సమస్యను గూర్చి ఆయన ఇల్లా అన్నారు:

"నా గ్రామంలో ఉన్న రక్షణ శిబిరంలో దాదాపు 9000 మంది రక్షణార్థులున్నారని తెలిసింది. ఆగస్టు 15 సమీపిస్తున్న కొద్దీ తమకు భయము యెక్కువవుతున్నట్లుగా వారు పశ్చిమ పంజాబ్ హిందూ సిక్కు ప్రతినిధులు తెలియజేశారు.

అట్లాంటి భయం ఉండడానికి నాకెటువంటి అవకాశమూ కనిపించడంలే

గాలీనాగపూర్ రైల్వే

ఓవర్‌చార్జీల రీఫండుకు క్లెయిములు

ఓవర్‌చార్జీల రీఫండుకు క్లెయిముల నోటీసులను దిగువ ఆఫీసరుకును పంపవచ్చునని ప్రజలకు తెలియజరచడమైనది.

రీఫండ్సు ఆఫీసరు,
బి. ఎన్. రైల్వేహౌస్,
కిద్దర్‌పూర్, కలకత్తా.

అట్లు పంపబడిన నోటీసు, ఇండియన్ రైల్వేస్ ఆక్టులోని 77, 140 సెక్షనుల ప్రకారం, బి. ఎన్. రైల్వే అధికారవర్గమునకు పంపినట్లుగానే పరిగణింపబడును.

తప్పు అడ్రసు
అనవసరపు ఆలస్యమునకు
కారణము.

జనరల్ మానేజరు.

కెండర్లు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

పాకాలవద్ద గాంగ్‌మెన్‌కు క్వార్టర్లు (20 యూనిట్లు) కట్టుట

పై పనికిగాను మద్రాసులోని ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ ఇంజనీరువారిఆఫీసులో కెండర్లు చేరవలసిన ఆఖరుతేది 1947 సం॥రం ఆగస్టు 20 వ తేది బుధవారం మధ్యాహ్నం 12 గంటలవరకు పెంచడమైనది.

కౌలుకు భూములు

చెంగల్‌పట్టుతాలూకా ఆతూరు

గ్రామంలో 115 సెం॥ పట్టాలోని 727 మొదలు 729, 732 సర్వేనెంబర్లు కలిగిన 21 ఎకరముల పల్లపుభూమియున్ను, సైదాపేట తాలూకా తిరువత్తియూరులో 6/1B సర్వే నెంబరు కలిగియున్న యు 21-58 ట్లున్ను, గ్రౌండ్లుగానగాని, భాగములుగానగాని, పూర్తిగా కాని దీర్ఘకాలపు కౌలుకు యివ్వబడును. మంచి ఆఫర్లు కోరబడుచున్నవి. వివరములకు :

Secretary,
R. B. C. C. C's CHARITIES,
224, Govindappa Naick Street,
Madras. 1.

కెండర్లు

అఖిలభారత పారిశ్రామిక ఖాదీ, కళా ప్రదర్శనము

పీపిల్సుపార్కు, మద్రాసు.

31-8-47 నుండి 30-9-47 వరకు

దిగువవాటికి కెండర్లు కోరబడుచున్నవి.

(1) ఒక రెస్టారెంటు:—భోజనఫలహారములు సప్లయిచేయుటకు.
(2) ఒక టీ స్టాల్:—టీ, బిస్కట్లు, రొట్టెలు సప్లయిచేయుటకు.
(3) 3 కిళ్లీ, సిగరెట్‌కొట్టులు.
(4) ఒకపళ్లు, శీతలగాయల దుకాణము.
(5) ఒక జూల్‌డ్రింక్సు, సోడా, ఐస్‌క్రీం వగైరా స్టాల్.
(6) ఒక లాండ్రీస్టాల్.
(7) ఒక శెలూను.
(8) ఒక పిండిమర.
(9) సైకిల్ కారెపార్కింగు.

వివరములకు :

జలగం సుబ్రహ్మణ్యం నాయుడు,
కన్వీనరు,
రెస్టారెంటుకమిటీ, బి. పి. హాలు,
పార్కుటౌన్, మద్రాసు.

కెండర్లు మా ఆఫీసుకు 15-8-47 మ॥ 3 గం॥లోగా చేరవలెను.

ఈ బ్బ సము

"చిత్రకోట్ అవమా రిపిటింగు బాటీ." తప్పనిసరిగా ఒక్కసారైనా తడుపుకోవలెను. దాదాపు ఇంగ్లీషులో వ్రాయబడు. Manager. MAHATMA NAGA BABA, Ayurved Ashram, P. O. CHITRAKOT, UP.

సంస్థానాలకు వైస్రాయి హితవు

డా॥ సయ్యదు అబ్దుల్ లతీఫ్‌గారి తీవ్రవిమర్శ

హైద్రాబాదు, ఆగస్టు 3: సంస్థానాల ప్రతినిధులకును వైస్రాయికిని ఢిల్లీలో జరగుతున్న సంప్రతింపులను గూర్చియు అంగుళుళ్యముగా నిజాం సంస్థానవిషయమును గూర్చియు విమర్శించుచు డా॥ సయ్యదు అబ్దుల్ లతీఫ్‌గారు యీక్రింతిరీతిగా తమ అభిప్రాయమును వెల్లడించిరి.

సంస్థానాలు యూనియను ప్రభుత్వములో చేరుటవల్ల కలిగెడి లాభములను గూర్చి వైస్రాయి కొన్ని ప్రగల్భవాక్యములను పల్కెను. హైద్రాబాదు సంస్థానము మాత్రము యీమాటలకు మోసపోజాలదు. యూనియను ప్రభుత్వములో చేరుటకు సంస్థానాధీశులు అంగీకారపత్రమును వ్రాసియివ్వవలెను. అట్టిపత్రమును వ్రాసియిచ్చుట మూలముగా సంస్థానాధీశులు తమ ఏకైకాధిపత్యమునకు చెందిన స్వసైనికాధికారమును, విదేశాంగ వ్యవహారస్వాతంత్ర్యమును, రహదారీలు అధికారమును వదలుకొనవలసివచ్చును. బ్రిటిషు సార్వభౌమాధికారము సంస్థానాలమీద తొలగిపోయినప్పటికీ, మరొక కొత్తసార్వభౌమాధికారమునకు లోబడి యుండుట తటస్థించును. ఒకపర్యాయము యీ కొత్తి అధికారము కింద నుండుటకు అంగీకరించిన పిమ్మట, తిరిగి ఒడంబడికను ఉపసంహరించుకొనుటకు వీలులేదు.

యూనియన్ ప్రభుత్వములోని సహజాంతర్భాగములకును స్వతంత్రాంతర్భాగములకును కొంతవ్యత్యాసమున్నదని వైస్రాయినిర్వచించెను. కాని ఈవ్యత్యాసము నుచూపించుట సంస్థానాలకు కండ్ల నీళ్లు తుడుచుటవలెనున్నది. కొన్ని వ్యవహారశాఖల విషయములో సంస్థానాలు తమకు గల అధికారమును వదలుకొని కేంద్రయూనియన్ ప్రభుత్వమునకు ఒప్పగించవలసును. అవ్యవహార విషయములలో మాత్రమే సంస్థానాలు కేంద్రయూనియన్ ప్రభుత్వాధికారమునకు లోబడి యూనియన్‌లోని అంతర్భాగములుగా నుండును. కాని యీవిధంగా వదలుకోబడే వ్యవహారశాఖలు సంస్థానాలకు చాలా ముఖ్యమైనవి.

సంస్థానాలలో అంతరంగ పరిపాలనా వ్యవహారములలో యూనియన్ ప్రభుత్వము జోక్యము కల్పించుకొనదని సర్దార్ పటేల్‌గారును వైస్రాయి యును అభయహస్తము పెంగిరి. ఇదంతా చిన్నపిల్లలకు చెప్పెడి మాటలవలెనున్నవి. సైనిక వ్యవహారం, విదేశాంగ వ్యవహారం, రహదారీశాఖా వ్యవహారం యీ మూడున్నూ సంస్థాన ప్రభుత్వానికి లేకుండా కేంద్రప్రభుత్వమే చలాయించే యెడల, వాటిమూలంగా సంస్థానంలోని ప్రతి ఇతర వ్యవహారశాఖను బంధించినట్లే యగును. స్వదేశ సంస్థాన ప్రభుత్వమనేది ఒక మ్యునిసిపలు కార్పొరేషనుయొక్క అధికారమువలెనే సాగుచుండగలదు. నేడు భారత యూనియను ప్రభుత్వములో అధికారము వహించియున్న కాంగ్రెస్ ప్రభుత్వవర్గము వైస్రాయియను మాంటుబాటెను సహాయముతో నిజాం సంస్థానమునకు ఇష్టములేకపోయినను యూనియను ప్రభుత్వములో చేరునట్లుగా చేయవలెనని కృషిచేయుచున్నది. దేశాన్ని విడిచిపోవుచున్న బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధి యీ మాంటుబాటెను ప్రభువు. నిజాం సంస్థానమును ఇప్పుడు చాలా రసాభాసమైన పరిస్థితిలోనికి తీసికొనివచ్చినది యీ బ్రిటిషు ప్రభుత్వమే.

యు. పి. లేబర్‌కమీషనర్ హత్య

కాన్పూరు, ఆగస్టు 7: యు. పి. లేబర్ కమీషనర్ బి. బి. సింగ్ (ఐ. సి. ఎస్.) కడచిన రాత్రి స్వగృహంలో చచ్చిపడి ఉన్నాడు. ఆత్మహత్య చేసుకొన్నాడో, లేక యెవరైనా హత్యచేశారో తెలియడంలేదు.

జిల్లా మేజిస్ట్రేటు కిషన్‌చంద్, పోలీసు సూపరింటెండెంటు యస్. యస్. ఆగాగారలు, యీ సమాచారం తెలియగానే బి. బి. సింగ్ బంగళాకువెళ్లారు. ఆయన యింటికివెళ్లి సోదాచేయగా, వివిధవ్యక్తుల పద్దునుంచి వచ్చిన 11 ఉత్తరాలు ఆయన దుస్తులలో దొరికాయి. ఉత్తరాలనుబట్టి గూడా యీ విషాదసంఘటనకుగల కారణమేగో తెలియడంలేదు.

నిజాంప్రభుత్వ అవసరసమావేశం

ఢిల్లీచర్చలపై మంత్రివర్గ సమాలోచన

ఆజ్ఞాదిక్కారాన్ని సహించమని అధికార ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 6: నిజాము మంత్రివర్గం ఇవ్వాళ అత్యవసర సమావేశం జరిపి, న్యూఢిల్లీనుండి నిన్ననే తిరిగి వచ్చిన ప్రధాని ఛత్తారినవాబు, తదితర రాయబారవర్గ సభ్యులూ అక్కడ జరిగిన సంభాషణల వివరాలు తెలుపగా సమాలోచించినట్లు తెలుస్తున్నది.

రెసిడెన్సీ ప్రాంతాలు

హైదరాబాదు, ఆగస్టు 6: ఇదివరలో రెసిడెంటు పరిపాలనలో ఉంటున్న సికిందరాబాదు, ట్రిమల్‌ఘెర్రీ, బొలారం మొదలైన బ్రిటిషు కంటోన్మెంటు ప్రాంతాలన్నీ ఆగస్టు 14 వ తేదీ అర్ధరాత్రినుండి నిజాంకు స్వాధీనమవుతవి. ఆనాటినుండీ న్యాయతః రెసిడెన్సీ రద్దుఅవుతుంది.

హైదరాబాదు రెసిడెంటు సి. జి. హెర్బర్టు పింఛను పుచ్చుకోవడానికి ముందు సెలవుమీద వెళ్లనున్నాడని తెలుస్తున్నది.

'ఆజ్ఞోల్లంఘన సహించము'

హైదరాబాదు, ఆగస్టు 6: నిజాంప్రభుత్వం ప్రమాదకరమైన నేటి క్లిష్టపరిస్థితులలో శాంతిభద్రతలు నిలబెట్టవలసిన అవసరాన్నిగూర్చి ఉద్ఘాటిస్తూ ఇవ్వాళ ఒకప్రకటన చేసింది.

ప్రభుత్వాజ్ఞలను ఎవరెంత ఉల్లంఘించినా ఎంతమాత్రమూ సహించబోవడంలేదని ఈ ప్రకటన హెచ్చరించింది.

ఈ ప్రకటనకు ముందు ప్రజల్లోవ్యాపించిన భీతాహాన్నీ, దుష్టచర్యలకు పూనుకుంటున్న దుర్మార్గులనూ తొలగించేందుకని ఇటువంటిధర్మానాలు చాలాజారీఅయ్యాయి.

కాని కదచినమూడు, నాలుగు నెలలలోనూ ఒకవర్గానికి చెందిన ప్రజలు తండోపతండాలుగా హైదరాబాదు విడిచి బ్రిటిషు ఇండియా చేరుకున్నారు. అప్పటినుంచీ వెళ్లిపోయినవారి ఆస్తిపాస్తుల రక్షణకోసం ప్రజల్లో చాలా ఆందోళన బయలుదేరింది.

సంస్థానం కాంగ్రెసు 7 వ తేదీని యూనియన్ ప్రవేశోద్యమ దినంగా భావించి ఆందోళన సాగిస్తోంది.

గుల్బర్గానుంచివచ్చినవార్తనుబట్టిచూస్తే ప్రజలు చాలామంది తమతమ కుటుంబాలను సంస్థానం వెలుపల రమణందుపుల ఇండ్లకు పంపివేస్తున్నారని తెలుస్తున్నది.

జనకల్లోలములందు విద్యార్థులు ప్రవేశింపరాదు

నైజాముప్రభుత్వ ప్రకటన

హైద్రాబాదు, ఆగస్టు 6: నైజాము ప్రభుత్వము విద్యార్థులను, ప్రజాసంస్థలాయకులను హెచ్చరిస్తూ యీ క్రింది రీతిగా ఒక ప్రకటన గావించెను.

కొన్ని రాజకీయసంస్థలును, మతసంఘసంస్థలును అమాయకులైన విద్యార్థులకు ఆవేశమును, ఉద్రేకమును పుట్టించి పన్నెలు, ఊరేగింపులు వగైరాలలోనికి వారిని ఆకర్షించుచున్నారు. వారిచేత కొన్ని నినాదములను, కేకలను వేయించి ఆర్భాటము చేయుచున్నారు. ఇట్టి ఆర్భాటములు ప్రజాశాంతి భంగకరములు. ఇందువల్ల ప్రజలకు శాంతి శక్తిపోవుటయేగాక, విద్యార్థులకు అమూల్యమైన జీవితకాలము వ్యర్థమగుచున్నది. కనుక సర్కారు కాలేజీలలోని విద్యార్థులగాని, ప్రయివేటుస్కూళ్లలోని విద్యార్థులగాని ఇటువంటి జనసంక్షోభకారకములైన ఉద్యమములందును రాజకీయ మతవిద్వేషపూరితములైన ఉద్యమములందును చేరవలదని హెచ్చరించుచున్నాము. విద్యార్థులను ఇట్టి ఉద్యమములలోనికి పురిగొల్పెడి ప్రజాసంస్థల నాయకులు తీవ్రముగా దండింపబడుదురు. విద్యార్థులు ఇటువంటి వ్యవహారములలోనికి దిగకుండా కలిదండ్రులను, పిల్లల సంరక్షకులను వారిని అదుపుఆజ్ఞలలో ఉంచవలెను. విద్యార్థులను అదుపుఆజ్ఞలో ఉంచలేనియెడల అందుకు వారి పోషకులు సంరక్షకులైనవారే బాధ్యులుగా భావించబడుదురు. విద్యార్థులు తాము ఏ విద్యాశాలలందు చేరి చదువుకొనుచున్నారో ఆ విద్యాశాలలయొక్క క్రమశిక్షణా నిబంధనలకు బద్ధులై చదువుకోవలెను. ప్రభుత్వ శాసనములను ఉల్లంఘించుటకు యెంతమాత్రమును పూనుకొనరాదు.

విద్యార్థులు హాస్టల్ వదలిపోవుట

నగరంలో మతకలహాలు సంభవిస్తాయనే భయంతో సుమారు 200 మంది విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయ హాస్టలు నుంచి వెళ్ళిపోయినట్లు తెలిసింది. విశ్వవిద్యాలయం ప్రాంతంలో భీతావహం కలిగించడానికి వ్యాప్తమవుతున్న వదంతులను ఖండిస్తూ విశ్వ విద్యాలయ సమితి అధ్యక్షుడొక ప్రకటన చేశాడు. ప్రతిహాస్టలులోనూ సీనియరు విద్యార్థులతో కూడిన సంఘాలు ఏర్పాటు చేయడమైనది.

ఈ సంఘాలు నిరాధార వదంతులు వ్యాపించకుండా కృషిచేస్తాయి. ఏ విద్యార్థి అయినా ఏదైనా ఫిర్యాదు చేయవలసివున్నా, అతనికేమైనా అనుమానం కలిగినా ఈ సంఘాల సభ్యులను కలుసుకొని చెప్పవచ్చు. ఈ సంఘాలు ఏర్పడిన తర్వాత హాస్టలులో నివసించే సీనియరు విద్యార్థులూ బయటినుంచివచ్చి చదువుకొనేవారు. విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుని అధ్యక్షతను సమావేశమైనారు. భీతావహానికి ఆధారం ఏమాత్రమూ లేదని నిర్ధారించి విశ్వ విద్యాలయ ప్రాంతం శాంతియుతంగా ఉండేటందుకు సర్వథా కృషిచేయడానికి తీర్మానించారు.

భూకంపం అదురు

5 వ తేదీ సాయంత్రం 7-58 గంటలకి ఇక్కడికి 1180 మైళ్ళ దూరంలో తీవ్రమైన భూకంపం తటస్థించినట్లు నిజామియా అబ్జర్వేటరీలో నమోదుచేయబడింది.

ఆయుధ ధారణపై నిషేధం

హైదరాబాద్ (దక్కన్), ఆగస్టు 7: హైదరాబాద్, సికందరాబాద్ నగరాలలో "వ్యక్తులు విడివిడిగానూ, ఊరేగింపులలో గుంపులు గుంపులుగానూ" కత్తులు, బరిసెలు, తుపాకులు, లారీలు మొదలైన అపాయకర ఆయుధాలతో తిరగరాదని నిషేధిస్తూ హైదరాబాద్ పోలీసు చీఫ్ కమీషనరుగారు సిటీ పోలీసు ఆక్టు ప్రకారం ఒక ఉత్తరవు జారీచేశారు.

మధిరకాంగ్రెస్ కార్యకర్త అరెస్టు

మధిర, ఆగస్టు 8: నేటిఉదయం స్థానికకాంగ్రెస్ కార్యకర్త శ్రీపాకాలపాటి సంతయ్యగారిని పోలీసులు అరెస్టుచేసినారు. స్థానికఅధికారులు, పోలీసులు గ్రామంలోని యువకుల్ని అరెస్టుచేయుటానికి తిరగుతున్నారు కనుక చాలామంది, యిక్కడినుంచి ఇతర ప్రాంతాలకువెళ్లిపోయినారు. మధిర పరిస్థితి పోలీసుల భీభత్సచర్యలతో విషమిస్తూవున్నది.

విద్యార్థులసభలో తీర్మానం

హైదరాబాదు, ఆగస్టు 2: స్థానిక నిజాంకాలేజి, మెథడిస్టు హైస్కూల్, చాదర్‌ఘాట్ హైస్కూల్, చాదర్‌ఘాట్ కాలేజీల విద్యార్థులు, నిజాంకాలేజీఆవరణలో సభనుజరిపి, ఈ విధంగా తీర్మానించిరి.

హైదరాబాదు సంస్థానంలో ప్రముఖ నాయకుల అరెస్టుల సందర్భంలో ప్రభుత్వంయొక్క దమననీతికి విచారపడుచు, తీర్మానించుచున్నది. బాధ్యతారహితమైన నిరంకుశప్రభుత్వంయొక్క ప్రజావ్యతిరేక చర్యలు, పౌరస్వాతంత్ర్యాలను అణగద్రొక్కుటకు చేయుచున్నట్లు విధానమును గర్హిస్తూ, విద్యార్థులు తీవ్రముగా ప్రభుత్వమును ఎదుర్కొనుటకు సిద్ధపడివుండుటకు హెచ్చరించుచున్నది. విద్యార్థులందరు, మూడు జరుగనున్నట్లువంటి స్ట్రైకోటాటకార్యక్రమం కొరకు సిద్ధపడివుండవలెను.

ఖమ్మంమెట్టు నుంచి ప్రజల వలస

ఖమ్మంమెట్టు, ఆగస్టు 8: జులై 30న ఇక్కడికి సమీపములో నున్న తెల్దారుపల్లి గ్రామంలో ముస్లిం గుండాల బాహాటదౌర్జన్య ఘటితంగా, చాలామంది రైతులకు గాయాలు తగిలి, ఖమ్మంమెట్టు హాస్పటలకు చేర్చించబడిన సంగతి విదితమే. గుండాల ఈ దౌర్జన్యం తర్వాత మొన్నటి రోజు తెల్దారుపల్లి గ్రామంలో రిజర్వు పోలీసు ఉంచబడినది. ఈ రిజర్వు పోలీసులు గ్రామంలో చిన్నా పెద్దా విచక్షణ లేకుండా అందరిని హింసిస్తూ వారినుండి బలవంతంగా ధనము వసూల్ చేసినట్లు తెలిసింది. పోలీసుల హింసకు, స్త్రీలుకూడ గురియైనట్లు తెలుస్తున్నది. ఈ సంఘటనల సందర్భంలో 20 మందిని అరెస్టు చేసినారు. వీరిలోహింసలకు గురియైన రైతులే యున్నారనియు, బాహాటంగా దౌర్జన్యం సలిపినవారు ఎవరూ లేరనియు తెలిసింది.

నేటి ఉదయం ఖమ్మం మెట్టు పట్టణ వీధులలో మిషన్‌గన్‌ల మోటారు సాయుధ టియర్‌గ్యాస్ పరికరాలను స్థానిక పోలీసులు, ప్రజలలో భీతావహము రేకెత్తించాలనే ఉద్దేశముతో ప్రదర్శించినారు. దీని నిమిత్తం ఖమ్మంమెట్టు నివాసులైన పౌరులుకూడా సంరక్షణలో పలు తమ స్వస్థలాలనుండి ఇతర ప్రాంతములకు వెళ్లిపోవుచున్నారు. ఇప్పటి కప్పుడే కొన్ని వందల్లో పౌరులు ఖమ్మంపట్టణాన్ని విడి పుంటూరని చెప్పవచ్చును.

నిజాం ప్రజలవలస సరిహద్దుగ్రామస్థుల బాధ్యత

తిరువూరు తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మురుకుట్ల వంకటప్పయ్యగారిలా వ్రాస్తున్నారు

తిరువూరు తాలూకాకు మూడువైపుల నిజాంసరిహద్దు ఉన్నది. కొన్ని గ్రామములలో నిజాములకు తిరువూరు తాలూకాకు భాగములకూడ గలవు. తాలూకా మధ్యలో నాలుగైదు గ్రామములు నిజాంవారికి గలవు. నిజాంప్రభుత్వమువారు సరిహద్దు గ్రామములలో మిలిటరీని యమించుచున్నారు. నిజాంప్రజలనేకమంది భయపడి సరిహద్దు గ్రామములలోనికి వచ్చుచున్నారు. ఆ ప్రభుత్వము తరపున సి. ఐ. డీలు ఇత్తిహాదుల్ ముస్లిమీను తరపువారు కూడా సరిహద్దు గ్రామములలోనికి వచ్చి కాంగ్రెసీకుల చహూరా తెలుసుకొనుచున్నట్లున్నూ, మునముందు యిక్కడకూడా అల్లరులు జరుపుటకు ప్రయత్నించుచున్నట్లున్నూ తెలియవచ్చింది. చెన్నరాష్ట్ర ప్రభుత్వమూ, ప్రజలూ, నిజాంప్రభుత్వము ఇత్తిహాదుల్ ముస్లిమీనులు చేయుచున్న పర్యలను అప్రమత్తతో గమనించుచూ, తగిన సరిహద్దు రక్షణ ప్రయత్నములు చేయవలెను. ఘోరదౌర్జన్యములకు తట్టుకొనలేక వలసవచ్చుచున్న నిజాం ఆంధ్ర ప్రజలకు తగిన వసతులు కల్పించి సహాయముచేయుట ఈ తాలూకా ప్రజలవిధియై యున్నది. తాలూకాలోని అన్ని గ్రామములలోనూ సహాయకసంఘములు యేర్పడి ఆర్తులకు వసతులు యేర్పాటుచేసి ఆర్తరక్షణ, స్వరక్షణకు తగు యేర్పాట్లు చేయవలెనని ప్రజలకు, ప్రజలకు వెంటనే తగిన రక్షణ యివ్వవలసినదని రామ్, కేంద్ర ప్రభుత్వానకు విజ్ఞప్తిచేయుచున్నాను.

నైజాముపై వైస్రాయి ఒత్తిడి

ఇత్తిహాదుల్ ముసల్మాను అధ్యక్షుని ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 3: నైజాము సంస్థానములోని ముస్లిమ్ ఇత్తిహాదుల్ ముసల్మాను సంఘమునకు అధ్యక్షులైన సయ్యదు కాసిం రజ్వీగారు హైద్రాబాదు నుండి ఢిల్లీకివెళ్లిరి. సంస్థానాల ప్రతినిధులకును వైస్రాయికిని ఢిల్లీలో సంప్రతింపులు జరుగుచున్నవి. ఈ సంప్రతింపులను గమనించుటకై వారు ఢిల్లీకివెళ్ళిరి.

వీరు ఢిల్లీకిపోవుచు యీ క్రిందిరీతిగా ఒక ప్రకటనచేసిరి.

ఇండియన్ యూనియను ప్రభుత్వములో చేరవలయునని సంస్థానాలను వైస్రాయి ఒత్తిడిచేయుట అక్రమము. హైద్రాబాదుకు వైస్రాయి త్వరలోనే రానున్నాడు. హైద్రాబాదు సంస్థానము భారత యూనియను ప్రభుత్వములో చేరునట్లుగా ఒత్తిడి చేయుటకొరకే హైదరాబాదుకు వైస్రాయి రానున్నాడు.

అప్పులపంపిణీ

(1 వ పేజీ తరువాయి)

మయ్యేటప్పుడు, ప్రస్తుత నిర్మాణమే ఉండదు. అందులో సర్వాధికార సమన్వితులైన ఉభయ డొమినియన్ల ప్రతినిధులూ ఉంటారు.

ఆస్తిఅప్పుల పంకంలో సమాధానం వదరకపోవడానికి ప్రధానమైన ఆటంకం ఒకటివచ్చింది. విభజనకాకముందు దేశం మొత్తంమీద ప్రభుత్వఋణం 1800 కోట్లు ఉన్నది. దీనిలో పాకిస్థాన్‌వంతుకు 30 కోట్లే పడాలని చాని ప్రతినిధులు వాదిస్తున్నారు. ఈపేచీనికూడా మధ్యవర్తిసంఘమే పరిష్కరించవలసి ఉంటుంది.

మతకలహకాందిశీకుల రక్షణా, పునరావాసాలు

నేటి సమావేశంలో మతకలహాల ప్రకోపంవల్ల పాకిస్థాన్ ప్రాంతంనుండి ఇండియాకూ, ఇండియానుండి పాకిస్థానూ వెళ్లిపోయిన కాందిశీకులకు రక్షణసౌకర్యాలు కల్పించడం విషయంలోనూ వారిని తిరిగి స్వస్థలాలకు మరల్చడం విషయంలోనూ తీసుకోవలసిన అవసరచర్యలను గూర్చి విభజనసంఘం ఒక ప్రకటన చేసింది.

ఈ కాందిశీకుల దుస్థితిని గమనించి వారిరక్షణకై భవిష్యత్ప్రభుత్వాలతరపున విభజనసంఘం ఈక్రిందిఏర్పాట్లు చెయ్యడానికి నిర్ణయించింది.

(1) ఉభయ ప్రభుత్వాలూ తమ తమ ప్రాంతాల్లో ఉన్న రక్షణ శిబిరాలను నిలబెట్టే బాధ్యతను స్వంత ఖర్చుతో వహించాలి.

(2) ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులూ కల్లోలాలు చెలరేగిన ప్రాంతాలను పరిశీలించడానికవకాశాలు కల్పించాలి.

(3) కాందిశీకులు విడిచివెళ్లిన ఆస్తిపాస్తుల రక్షణకు ఏర్పాట్లు చెయ్యబడతాయి.

(4) ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రాంతాలలో కల్లోలాలవల్ల మైనారిటీ సంఘానికి గురైన స్థిరచరాస్తి వినాశనానికి ఆయా వ్యక్తులకు తగిన నష్టపరిహారమిచ్చే ఏర్పాట్లు చెయ్యాలి.

(5) వెంటనే విచారణజరిపి నేరస్థులను శిక్షించడానికీ, ఆయా గ్రామాల్లో శాంతి భద్రతల బాధ్యత గ్రామాధికారులపై పెట్టడానికీ, ప్రజోపయోగ సంస్థలు అన్నీ సక్రమంగా నడిచేందుకూ, ఉభయ ప్రభుత్వాలూ పునరావాస కార్యక్రమం పరస్పర సహకారంతో నడిపేందుకూ, ఏర్పాట్లుచెయ్యాలి.

బ్రిటన్‌లో ఆర్థిక విపత్తు

(1 వ పేజీ తరువాయి)

మందికి కష్టం కలిగించేటంతగా దినుసులను తగ్గించి వేయబోతున్నామనీ ఆట్లీ తన ఉపన్యాసంలో తెలియజేశాడు.

మార్చి 1948 సంవత్సరం బ్రిటిషు సాయుధ సైన్యములలో నుండి 4,20,000 మంది తగ్గించబడుదురు. భవిష్యత్కాలములో రక్షణ విధానం ఏ విధంగా వుండాలో ఆలోచించి, నిర్ణయించేటందుకు ఒక ప్రత్యేక సంఘం నియమింపబడినది. విదేశములనుండి బ్రిటిషు సేనలు త్వరత్వరగా రప్పించివేయబడుతున్నవి. కాని దీనివలన వైదేశిక విధానంలో మార్పు వచ్చిందని మాత్రం భావించరాదు. అని ఆట్లీ అన్నాడు.

అమెరికావద్ద పుచ్చుకున్న ఋణం ఈ సంవత్సరంలోనే అయిపోతుంది. మనం యింకా ఎక్కువ కృషిచేసి యుండవలసింది. కాని చాలా తక్కువకాలంలోనే చాల ఎక్కువ సాధించామని నేను భావిస్తున్నాను. కంట్రోల్స్ చాల త్వరత్వరగా తొలగించివేశాము. పనిచేయుకాలము తగ్గించి, జీతము హెచ్చించినకొలదీ, ఎక్కువ త్వరగా పనిచేయవలెనను సంగతిని చాలమంది కార్మికులు విస్మరించారు. అయినా ఈదేశ ప్రజలు చాల ఎక్కువ సాధించారని మాత్రం మనం జ్ఞాపకం వుంచుకోవాలని ఆట్లీ చెప్పాడు.

ఈదేశ ప్రజలు యుద్ధంవల్ల అలసిపోయారు. మన అదుపులోలేని కొన్ని కారణాలవల్ల పరిస్థితులు విషమించాయి. యూరప్ పునరుద్ధరణ మనం అనుకున్నదానికంటే చాల ఆలస్యంగా జరుగుతున్నది. అమెరికాలో వస్తువుల ధరలు, మనం ఋణం పుచ్చుకున్నప్పటినుండి నూటికి 40 వంతులు పెరిగాయి. మనం ఋణం వాడుకోవటం మొదలు పెట్టిన తరువాత ధరలు నూటికి 20 వంతులు పెరిగాయి. 1947 సం. మొదటి అర్ధసంవత్సరంలో వర్తకంవలన మనకు 40½ కోట్ల పౌనులు డాలర్లు కొరతవచ్చింది. పరిస్థితి ఏమీ ప్రమాదకరంగా లేదంటూ, యిప్పుడు బ్రిటన్‌కు ఇంకా 97½ కోట్ల పౌనులు డాలర్లు నిలువ వున్నదని ప్రధాని ఆట్లీ ప్రకటించాడు.

ఆంగ్లో-అమెరికన్ ఋణపు ఒడంబడికలోని కొన్ని షరతులను సడలించుటకు పరస్పరం సంప్రదింపులు ప్రారంభిద్దామని తాను అమెరికన్ ప్రభుత్వమునకు సూచన చేయగా దేశీయశాఖ కార్యదర్శి జార్జి మార్షల్ అంగీకరించాడనీ, కాని ఈ సంప్రదింపులవలన యిప్పుడు పారిస్ లో మార్షల్ పథకంపై జరుగుచున్న చర్చలకు ఏమీ ఆటంకం రాదనీ ఆట్లీ అన్నాడు.

స్టర్లింగును అన్ని యితర విదేశనాణెములలోనికి నిర్నిబంధంగా మార్చవలెనను నిబంధనకూడా సడలించవలెనని తాను ప్రియాయపడుతున్నట్లు ఆట్లీ చెప్పాడు.

స్టర్లింగును ఏ ఇతరవిదేశము లోనికైనా నిర్నిబంధంగా మార్చవలెనను షరతు ప్రకారం, మనం ఇప్పటికన్న డాలర్లు కోరబడవచ్చు. అసలు ఈ డాలరు కరువు సర్వదేశవ్యాప్తమైనది. కాని ఈ ఋణపు ఒడంబడికవల్ల వచ్చినది కాదు. బ్రిటన్ దినుసులను తగ్గించుకోవాలని తాము అనుకుంటున్నారు. కాబట్టి ఏయే దేశములనుండి ఏయే వస్తువుల దినుసులు తగ్గించుకోవాలో నిశ్చయించుకొనుటలో తమకు సంపూర్ణ స్వతంత్రం ఉండాలి. ఈ డాలరు కరువునుండి బయటపడుటకు ఆట్లీ 3 విధానములు సూచించాడు. (1) దేశంలో ఉత్పత్తి హెచ్చు చేయటం. ముఖ్యంగా ఎగుమతిచేయదగిన వస్తువులు, దిగుమతిచేసుకుంటున్న వస్తువుల బదులు ఉపయోగించుకోదగిన వస్తువులు యెక్కువగా ఉత్పత్తిచేయబడాలి. (2) ఉత్పత్తి మొత్తం బాగా యెక్కువచేసి, మనం యింకొకరిపై ఆధారపడవలసిన అవసరం లేకుండా చేయాలి. (3) వీలైనంతవరకు మన వలస దేశాలలో కూడా ఆదికోత్పత్తి తోడ్పడాలి.

1950 వ సం. లోగా వ్యవసాయక ఉత్పత్తిలో నూటికి 20 వంతులు అధికోత్పత్తి జరుపబడును. ఈ శీతాకాలంలోగా, వారమునకు 40 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిచేయబడును. ఇది సాధ్యపడుటకు కార్మికులు రోజుకు అరగంట ఎక్కువసేపు పనిచేయవలసియుంటుంది. అధికోత్పత్తి సక్రమంగా జరుగుటకు కార్మికులు ఆవలంబించవలసిన కృషులు వారి వారికి, అవసరమైతే, నిర్ణయింపబడును, ఇందువలన వ్యక్తిస్వేచ్ఛ కొంతవరకు నశించును. కాని వ్యక్తిస్వాతంత్ర్యమును వీలైనంతవరకు కాపాడబడును. అనవసరమైన వృత్తులలో పొగ్గుతున్నవారి సంఖ్య తగ్గించబడును. నోమరిపోతు తనము, తెమ్మదిగా పనిచేయుట సహింపబడవు. అని ఆట్లీ స్పష్టంగా చెప్పాడు.

సోషలిస్టు విధానము కదలకుండ ప్రతిపక్షపక్షమైన కన్సర్వేటివ్ పక్షంతో కలసి సంయుక్తమంత్రివర్గం ఏర్పరచబోతున్నారను వార్తను ఖండిస్తూ, ఇటువంటి సూచనను ఏపక్షంవారూ ఎన్నడూ చేయలేదని ఈయన అన్నాడు.

డాలరుఖర్చును తగ్గించుటకు ఆట్లీ ఈ సూచనలుచేశాడు. 1. ఈదేశంలో ప్రదర్శింపబడుతున్న సినిమాల సంపాదనలో నాలుగవవంతు మాత్రమే విదేశములకు పంపించవచ్చును. 2. బ్రిటిష్ యాత్రికులు విదేశములలో ఉపయోగించుకోదగిన సొమ్ము 12 నెలలకు 75 పౌనులనుండి, 14 నెలలకు 35 పౌనులకు తగ్గింపబడును. 3. పెట్రోలు రేషన్, చాలవరకు తగ్గించబడును. "బ్రిటిష్ దేశస్థులు ఇంతకన్నా కష్టంతో, ఎక్కువ సేపు పనిచేస్తూ, తక్కువ ఆహారం తినవలసివస్తుంది. కాని రేషన్, తగ్గించేటప్పుడు కాయకష్టం చేసే వారికి తక్కువరేషన్ యిస్తారు. హోటళ్లలో తినే పదార్థముల సంఖ్య బాగా తగ్గించబడుతుం"దని ఆట్లీ అన్నాడు.

"మన దొక గొప్పదేశం. కొన్ని విషయాలలో మనం సాధించినవాటిని చూచి మనం గర్వపడుతున్నాం. ప్రపంచమును భాగ్యవంతంచేయుటకు మనం ఎంతో పాటుపడ్డాము; పడుతున్నాము. ఈపోరాటం మన అందరిదీనని మీరు భావించండి" అని తన దేశీయులకు ఆట్లీ విజ్ఞప్తిచేస్తూ ముగించాడు.

మార్షల్ ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

దనేనిషేధంత్వరలోనే తొలగించబడునని తనకు భారత ప్రభుత్వం తెలిపిందనియూ, డచ్ ప్రభుత్వం ఇండొనేషియా మార్గంకోసం వెదుకుకొనుటం యిష్టంలేక తాత్కాలికంగా ఈ సర్వీసు ఆపివేసిందనియూ అన్నాడు.

ఆస్ట్రేలియాలో డచ్ వర్తక బహిష్కరణ

బటేవియ

ఆంధ్రవాఙ్మయ చరిత్ర

కర్త: కళాప్రపూర్ణ కీ॥ శే॥ వేదం వేంకటరాయశాస్త్రిగారు.

సరికొత్తపద్ధతిని, సంగ్రహరూపంలో నడిచిన సమగ్రమైన వేయేండ్ల వాఙ్మయ చరిత్రకూ విశ్వదర్పణం.

పాతచరిత్రల నన్నిటినీ అవలోకనచేసి, సరిగా సమన్వయించి క్రోడీకరించిన విశదమైన చరిత్ర.

శాసనాలలోనూ వాటిలోనూ అవ్యక్తస్వరూపంలో ఉండిఉండి, నన్నయ ధర్మమా అని ఒక్క ఊపున దివ్యాలోకంలో చైతన్యపడి, నాటికీ నేటికీ జ్వలంగా వికసించిన మన వాఙ్మయం పోయిన పలుపోకడలను పోడిమితో చూపెట్టజాలిన ఉత్తమోత్తమగ్రంథము.

ఉజ్వలమయిన కూర్పుతీర్పులతో ఇప్పుడే వెలువడింది!

ఆంధ్రగ్రంథమాల,

వెల 2 రూపాయలు. తపాలాఖర్చులు 0-6-0. తపాలాపెట్టె 212, మద్రాసు.

స్పెషల్ ఆఫరు

క్లోడియా శాక్రైన్ పౌడరు 550

ఒక పౌను ప్యాకింగులలో దొరకును.

మొత్తంగా కొనేవారికి ప్రత్యేకధర.

అమర్‌చంద్ శోభాచంద్

కెమిస్టులు & డ్రగ్గిస్టులు,

95, వైనియప్పనాయక్ వీధి,

మదరాసు 3.

టెలిగ్రామ్సు: "ZAMA" టెలిఫోన్: 2182.



1945 సంవత్సరం ఆగస్టు 6-వ తేదీని అటంబాంబు వేయడం చేత జపానుపట్టణం హిరోషిమాలోని 250,000 మంది హతమై పోయారనే రహస్యవార్త విని ప్రపంచం భయవిభ్రాంత మైంది. జపానులో పడవేసిన మరో అటంబాంబు నాగసాకీ నగరాన్ని నాశనంచేసింది. సర్వవినాశకరమైన ఈ ఆయుధమంటే, ప్రపంచమంతా గడగడలాడుతోంది నేడు

కాని, పరమాణుశక్తితో ఎన్నో మంచిపనులు చేయడాని కవకాశముంది. బొగ్గూ, నూనీ, విద్యుచ్ఛక్తీ చేసే పనుల్ని ఇది చేయగలదు. దాని కయే ఖర్చు వాటికయే ఖర్చులో యెన్నో వంతూ ఉండదు. మానవుని ధనాన్నీ, సౌఖ్యాన్నీ వృద్ధిచేయగల అనంతమైన శక్తులు దానిలో ఇమిడి ఉన్నాయి. అయితే, బ్రహ్మాండమైన యీనూతనసాధనాన్ని మానవ కల్యాణాని కుపయోగిస్తారా లేక వారిని పిడించుటకుపయోగిస్తారా అనేది మానవుల ఐక్యబుద్ధిమీద ఆధారపడి ఉంటుంది

బుద్ధితుళలతవల్ల చిక్కులలోనున్న మనుష్యులను బట్టిడిచేయుచున్న ధరలు పెరిగిపోడమనే మరోసమస్యను పరిష్కరింపవచ్చును. నీవునీడబ్బును అజాగ్రత్తగా ఖర్చుచేసినా, తెలివితక్కువగా దాచుకున్నా, ధనస్థితిదనం(ఇన్‌ఫ్లేషన్)రావడానికి సహాయం చేస్తావు. కాని, నీవు కొనడాన్ని కొన్నాళ్లు వాయిదావేసి, డబ్బు దాచుకుంటే, ధరల్ని రగ్గించడానికి మాటలోడుపడతావు. ఇప్పటిధరల్లోడబ్బువిలువను పాడుచేస్తున్నామని జ్ఞాపకముంచుకో. తప్పనిసరి అయితేనే కొనుగోలు చేయి.

నీ డబ్బును ఇన్సూరెన్సూ, సహకార సంఘాలూ, పోస్టాఫీసు సేవింగ్స్ బాంకీ ఎక్కౌంట్లూ, సేవింగ్స్ సర్టిఫికేట్లూ, ప్రభుత్వ బుకాలలాంటి సురక్షితమైన స్థలాల్లో దాచుకో.

భూములూ, యిళ్లూ, పెండి బంగారాలూ, భరణాలూ, ఆహార పదార్థాలూ, పుస్తకాలు తిరుపడలూ, జాబితాలూ మొదలైనవి ఇవి కేవలం జరిగేటట్లుగానే, ప్రస్తుత ధాన్య నియంత్రణ విధానం కొనసాగుతూనే నానాటికీ పడుతున్న ప్రజలకష్టి ఇంకా గడ్డుగా మవుతుంది. ధాన్యనియంత్రణ సడలిపోతే, సామాన్య ప్రజలు తిండిగింజలు కొనకపోవడం సంభవిస్తుంది.

ప్రభుత్వం ఇక్కడ కొంత నియంత్రణ పాటించడమైన ధరల్ని పెట్టకపోతే, తిండి తక్కువ వస్తువులన్ని బ్లాక్‌లో మైన ధరలకు అమ్మి, ప్రజలను కొనలేక రేషనింగ్ ఇన్స్టిట్యూట్ లో ధాన్యం నిల్వలు ప్రజలందరికీ తిండికొరకక్కడ చాలా నిరోధిస్తాయి.



భారత ప్రభుత్వం, వ్యాపార సంఘాలు ప్రకటించిన ప్రకటన

డాక్టరు
శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారు
రాజమండ్రి.
(మందులను ప్రసిద్ధముగ తయారుచేయువారు)

రాయలసీమ ఫేమస్ నర్సరీ,

అన్ని రకములైన మామిడి అంట్లు, చీని అంట్లు, యింకా యితరజాతుల అంట్లు విక్రయించబడును. వివరములకు: ఫేమస్ నర్సరీ, Prop K. P. గురెడ్డి, పాణ్యము పోస్టు, కర్నూలుజిల్లా. (M. S. M. Ry.)

చిత్రకోట- ఉబ్బసం మందు

ఈలెఖరం. 31-8-47వ్రాయబడినది. ఒక మోతాదు మాత్రం సేవిస్తే ఉబ్బసవ్యాధిపూర్తిగ నయమౌతుంది.
Kr BADRINATH SINGH,
SHUBH CHINTAK KARYALAYA
Chitrakot, Dist. Banda U. P.

కాంతరిడైన్ తలనూనె
మేలయిన తలనూనె
వెంట్రుకలకు మంచి టానిక్

దానిని వాడినచో చుండు, వెంట్రుకలు పంచనబడుట, అకాలములో తలనెరయుట, ఆగుట, తదితర తల చర్మము, వెంట్రుకల జబ్బులన్నిటిని పోగొట్టును.
BENGAL CHEMICAL
కలకత్తా :: బొంబాయి.
మదరాసు యేజంట్లు:
ఎన్. దేశాయ్ గొండర్ & కంపెనీ,
41, బందరు వీధి, మదరాసు.

యునైటెడ్
కమర్షియల్
బ్యాంకు లిమిటెడ్.
2, రాయల్ ఎక్స్చేంజి ప్లేస్,
కలకత్తా.
చెల్లించిన మూలధనము:
రు. 2 కోట్లు
రిజర్వు ఫండు:
రు. 30 లక్షలు.
జి. డి. బిర్లా
చేర్మన్
బి. టి. తాకూర్
జనరల్ మేనేజరు
బ్రాంచీలు నదరన్ గ్రూపు:-
మద్రాసు (మెయిన్) హైదరాబాదు, బెంగుళూరు, కోయంబత్తూరు, మధురై, కరైకుడి, పుదుక్కోట్టై, మైసూరు.
రీజియనల్ మేనేజరు:-
శ్రీ కే. ఆర్. కే. అయ్యంగార్,
310-11. లింగిచెట్టివీధి. మదరాసు.
అన్నిరకముల ఎక్స్ఛేంజి లావాదేవీలు. గ్రేడు యెండ్ యస్ లు నిర్వహించుటకు సమర్థమైన బ్యాంకు.
వాట్సా, రంగూనులలో బ్రాంచీలు బ్యాంకు ప్రారంభించి నెరపబడినవి.
INVEST IN OUR 3 YEARS Cash Certificates
ASP 08-6

వసంతమహాదేవి
సెగరగుమలకుంకుమ, పసుపు
ఇవి కేవలం
మధ్యాహ్నమే పూజలకు వేడవోగ

"నిజాంనిరంకుశత్వాన్ని ఎదుర్కొన వలసినసమయం ఆసన్నమైంది"

ఆంధ్రులకూ, మహారాష్ట్రులకూ డాక్టర్ లంకాసుందరంగారి హెచ్చరిక

బొంబాయి, ఆగస్టు 4: డాక్టరు లంకాసుందరంగారు, నిన్నను స్థానిక ఆంధ్ర మహాసభ యాజమాన్యమున జరిగిన సభలో నిజాం స్వాతంత్ర్య ప్రకటనను గురించి ఈవిధంగా ఉపన్యసించారు.

"నిజాము సంస్థానము స్వతంత్రరాజ్యముగా ఉండుటఅంటే భారతదేశ శాంతి భద్రలకు సవాలువంటి విషయము. ఎందుచేతనంటే దేశము భిన్నాభిన్నముగా విభజింపబడుతుంది. నిజాంప్రభుత్వ నర్వలందు, సంస్థానములో దాదాపు 90% ఉన్నటువంటి 60 మిలియన్ల సంస్థానప్రజలకు నమ్మకములేదు. వరంగల్లు తదితర తూర్పు నిజాము ప్రాంతాలనుండి లెజవాడకు, మిగతా ఆంధ్రదేశంలోనిపట్టణములకు సంస్థానమునుకదలి వేలకొలది ప్రజలు జల్లిపోవుట గమనించితే నిజాము సంస్థానములో ఏవిధంగా నిరంకుశము తాండవిస్తోందో తెలుస్తుంది. త్వరలోనే ఆంధ్రరాష్ట్రము రాబోతోంది. తను సోదరులైన 80 లక్షల కన్నిండి ప్రజల ఆచార వ్యవహారాలను కొంతమంది ముస్లిములు పరిపాలించుచున్న నిజాము ప్రభుత్వము జాతనము చేస్తుంటే ఆంధ్రులెంత మాత్రము సహించలేరు. ప్రస్తుతము నిజాము, భారతప్రభుత్వమునకు చెంది, నిజాము సరిహద్దులనున్న ప్రాంతాలతో జరుగనున్న అనేక పోరాటములలో పాల్గొనవలసి ఉంది. కాబట్టి మహారాష్ట్రులు, ఆంధ్రులు, తమ తమ సమస్యలపై అది వీరారు సమస్యగాని, బందరకు నడవను గురించిగాని, దత్త మండలముల గురించి కాని) ఐకమత్యముగా ఒక ప్రణాళిక తయారుచేసికొని నిజాము నిరంకుశత్వమును యెదుర్కొనవలసు సమయము ఆసన్నమైంది.

నిజాం ప్రభుత్వపు సలహాదారులకు ఒకే ఒక నిశ్చితాభిప్రాయముంది. వారు హైదరీలైజా కావచ్చును. ఇస్మాయిల్లు కావచ్చును లేదా ఫత్తాలీలు కావచ్చును. ఒక కోటిన్నరమంది హిందువులను, తమ ఇనుపపాదాలకింద తొక్కి నిరంకుశముగా పరిపాలించుటకు హైదరాబాద్‌లో ముసిం ల స్వతంత్రరాజ్యమును స్థాపించుటే వారి ముఖ్యోద్దేశము. నిజానికి ఇంకా కొద్దిరోజులలో, ఫర్మానాలు హైదరాబాద్ చట్టాలు అయేటట్లు కనుపించుతోంది. నిజాము ప్రభువుయొక్క మతవిషయాలనుగురించి నాకేమి సంబంధం లేదు. కాని భారతదేశంమధ్య హైదరాబాద్‌లో నిరంకుశ స్వతంత్ర రాజ్యము స్థాపించబడుటకు ఎంతమాత్రము వీలులేదు.

ఈ సంవత్సరము, అనగా హిట్లరు పరాజితుడైన రెండు సంవత్సరాలకు, ప్రత్యేకముగా 'సమగ్రసైన్యము'నుసంస్థాన సైన్యమునకు సెలకొల్పుకొన్నామనినిజాముప్రభుత్వం ఇండియాప్రభుత్వానికి తెలియజేసింది. ముస్లిములను నిజాం ప్రభుత్వము తనసైన్యములో అవిరామముగా చేర్చుకొంటోంది అని చెప్పుటకు అనేక నిదర్శనాలున్నాయి. ఈ విధంగా తేర్పుకోబడినవారు పంజాబు ముస్లిములు, సరిహద్దుప్రాంత ముస్లిములు, అరబ్బులు. విదేశీయవహారాలు, దేశరక్షణ, రాకపోకల విషయంలో ఇండియన్ ఆధిపత్యమున కంగీకరించి ప్రవేశనిబంధనాళి పత్రముపై నిజాము సంతకం చేసినప్పటికి, పై విధముగా సంస్థానసైన్యములో ముస్లిములను చేర్చుకోవటం, సహింపరానిది. అది ఇండియను యూనియను భద్రతకే సవాలుకాగలదు ఏమైనప్పటికిమహారాష్ట్రము, బీరారులోఉన్నమహారాష్ట్రులు, రాయలసీమ, కోస్తా ప్రాంతములలోఉన్న ఆంధ్రులు సరిహద్దులలో నిజాముచేయు చర్యలను గమనిస్తూ అన్నివేళలందు కాపుగాచి ఉండాలి. ఇండియన్ యూనియనుకు నిజాము ప్రభుత్వములో ఉపయోగపడినంత ఒక్కటే ఆవశ్యకమైన ఇటికి నిజాం ప్రభుత్వపు యీ నిరంకుశ చర్యలు అరికట్టబడాలి. బందరు మిగతా ప్రదేశములను గురించి నిజాముతో పనిలేదు. ఈ మిగతాప్రాంతాలు తమంతతామే ఇండియన్ రాష్ట్రాలలోచేరాయి నిజాము ప్రభుత్వము, బందరును ఒకనౌకాశ్రయముగా ఉపయోగించుకొనుటకు గాని, 1802, 1820 సంధులప్రకారం విలీనబట్టి విలువలలో 5% దిగుమతిసుంకము విధించుటకు గాని, బందరు నౌకాశ్రయము, గోదావరినదులు అడ్డుకట్టవేసి తన బండా ఎగరవేసుకొనుటకు గాని, ఆంధ్రులు ఇండియన్ యూనియన్‌నుండి ఏవిధమైన అడ్డు తగలరు. కాని, ఆంధ్రదేశములోని అరుముఖ్యపట్టణాలనుండా తూర్పువైపు ఒక కారిడార్ కావాలి అనే విషయాన్ని, ఆంధ్రులు చివరివరకు ప్రతిఘటించి తీరుతారు.

ఒక్క కరెన్సీహక్కు మూలంగానే భారతప్రభుత్వము సంవత్సరానికి 2 కోటి రూపాయలు నష్టపడుతుంది. నిజాం ప్రభుత్వ స్వాతంత్ర్యప్రకటనవలన హిందూదేశపు 'సీల, సముద్ర సుంకాల' విధానము తారుమారవుతుంది.

ఆదాయపుపన్ను, ఉప్పుపన్ను మొదలగు సమస్యలపై నిజాము ప్రభుత్వము, (ఇండియన్ యూనియన్లో చేరినప్పటికీ, ఇతరప్రాంతములతో సంబంధము ఉన్నంతవరకు, భారత ఆర్థిక విధానమునకు కట్టుబడిఉండాలి. పునర్నిర్మాణసమస్యలకుకూడ అదేనిర్ణయము. తుంగభద్రాప్రాజెక్టు విషయంలో నిజాము కలుగచేసికొని, తన జాగుచేసెడి వ్యూహరచనాది కార్యక్రమములవల్ల ఆప్రణాళికను భగ్నంచేసింది. రామపాదసాగరప్రాజెక్టుకు 86 కోట్లు సుమారు అవుతుందని అంచనా వేయబడగానే నిజాము మళ్లా దీనిలో కలుగచేసుకోవాలని మాస్తున్నాడు.

నిజాంసంస్థాన భూభాగములో నానిక్కనుండి భద్రాచలమువరకు గోదావరి ప్రవహించుతున్నప్పటికీ, గోదావరి జలమును ఆంధ్రదేశములో ప్రవహించనీయకుండా చేసెడి నిజాము ప్రయత్నాలను హిందూదేశమంతా ఎదుర్కొంటుంది. సంస్థానాధీశ్వరుల రాష్ట్రప్రజల హక్కులు నియమబద్ధము చేయబడుటకు హిందూదేశములో డాన్యూబ్‌నది సంఘములాంటి ఒక సంఘము నెలకొల్పబడాలి.

'ఆంధ్రరాష్ట్రం శీఘ్రంగానే రావచ్చు'

రాజ్యాంగపరిషత్తు ప్రముఖనాయకుని అభిప్రాయం

చెన్నపట్నం, ఆగస్టు 6: "మన నాయకులు ఇప్పుడు చెప్పే మాటలప్రకారం మనకు త్వరలోనే ఆంధ్రరాష్ట్రం రావచ్చు. ఎంతోకాలంగా ఏవో సాకులు, అడ్డంకులు ఉండినవిగాని, ఇప్పుడు వాటికి ఆస్కారంలేదు. ఆంధ్రరాష్ట్రానికి అడ్డు లేదు. కాలహరణానికి కారణంలేదు. ఆంధ్రులు ఏ విషయంపై భిన్నాభిప్రాయులైఉన్నా, రాష్ట్రనిర్మాణం విషయంలో ఏకోన్ముఖంగా ఉండటమే మనకు కనిపిస్తున్న శుభసూచన" అని ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన రాజ్యాంగపరిషత్తులోని ప్రముఖ నాయకులు ఒకరు ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పిరి:

ఆగస్టు 15 వ తేదీన నియమింపబడే భాషారాష్ట్ర విచారణ సంఘంతోనే ఆంధ్రరాష్ట్ర విభజనకు చరిత్రాద్ధ నిర్ణయ సంఘాన్ని నియమించవలెనని ఒక ఆంధ్ర మంత్రి ఢిల్లీకి తంతి పంపుతున్నారని తెలియుచున్నది.

వయోజన ఓటుపై పంచాయితీ ఎన్నికలు

చెన్నపట్నం, ఆగస్టు 6: వయోజన ఓటుపై పంచాయితీ అధ్యక్షుని ఎన్నిక జరుపుటకు నిన్న కర్నూలు చంద్రమౌళిగారి అధ్యక్షతను సమావేశమైన సంప్రదాయ ఉపసంఘమువారు తీర్మానించిరి.

కాల్గవవంతు రుపెన్యూను పంచాయతీలు ఉంచుకొనుట విషయము ఇంకను నిర్ధారణ కాలేదు. సహకార సంఘము పేరుగాను, పంచాయితీ పేరుగాను ఉండునను విద్యాబోధన ప్రభుత్వము నడుపవలెనను విషయముగూడా ఇదమిత్థమని తేలలేదు రిజిస్ట్రేషనుపరి పంచాయితీలకు ఊడిరాదని నిర్ణయించి. ఇతర వివరములు చర్చించుటకు మరల ఈ ఉపసంఘము 8 వ తేదీన సమావేశమగునని తెలియుచున్నది.

మద్రాస్ విమానాశ్రయ అధికారుల నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 4: ఆగస్టు 14 వ తేదీ అర్ధరాత్రము అప్పుడున్నూ 15 వ తేదీ ఉదయము భారతదేశ స్వాతంత్ర్యోత్సవము ఊరేగింపు చేయడానికి మద్రాసులోని మీనంబాక్కము విమానాశ్రయ అధికారులు ఈరోజున సమావేశమయి నిర్ణయించినారు. ఈ కార్యక్రమాన్ని అంతా జాగ్రత్తగా నిర్వహించేటందుకు విమానాశ్రయ ప్రాంతపు అధికారి రావు బహదూర్ డి. ఎస్. జగ్ బహదూర్ అధ్యక్షతలో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేసినారు.

భారాపురం నిలయాధిక వర్గనుసంగు ఆఫీసు గోడపై దాని సున్నాలాసుగారి గొర్కలే గాయిసేసిన బొమ్మలు చేయబడి నందున వీరు మదరాసు అసెంబ్లీకి ఎన్నికొనబడుటలు ప్రకటింపబడును.

గవర్నరుచే జాతీయ పతాక వివృతి

ఆగస్టు 15-వ తేదీ ఉత్సవములు

సెంట్ జార్జికోటపై బ్రిటిష్ పతాక స్వస్తి

చెన్నపురి, ఆగస్టు 6: ఆగస్టు 15-వ తేదీ సాయంకాలం మద్రాసు శిలాప్రతిమకడ్డ మద్రాసుగవర్నరు జాతీయపతాకను వివృతి చేయగలరని, 15-వ తేదీ ఉదయంనుంచి సెంట్ జార్జికోటపై కూడా జాతీయపతాక ప్రతిష్ఠింపబడగలదనీ మద్రాసు సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ నేడు పత్రికా విలేఖరులకు తెలియపర్చిరి. అయితే సెంట్ జార్జికోటపై బ్రిటిషుపతాకను (యూనియన్ జాక్) 14-వ తేదీ సాయంకాలం తొలగించునప్పుడు ఎట్టి ఆడంబరం జరగదని చెప్పిరి.

ఆగస్టు 15-వ తేదీ సాయంకాలం ఐలండ్ గ్రౌండ్స్‌లో సైన్యప్రదర్శనం జరుగును. స్మశానముల దగ్గరనుండి సైన్య దళములు, వాలాజాబోడ్డునుండి పురజనులు ఐలండ్ గ్రౌండ్స్‌కు వచ్చి మద్రాశిలా ప్రతిమ సమీపంలో నిలబడగలరు. సాయంకాలం సరిగ్గా 5 గంటలకు మద్రాసు గవర్నరు మద్రాశిలాప్రతిష్ఠకు రాగలరు. ఐలండ్ గ్రౌండ్స్‌లో మిలిటరీ, పోలీసు ప్రదర్శనముల పరిశీలనఅనంతరంగవర్నరుతిరిగిమద్రాశిలాప్రతిమవద్దకు రాగలరు. అక్కడ గవర్నరు భారతజాతీయపతాకను వివృతిచేయగలరు. ఆతరువాత గవర్నరు గౌరవార్థం గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాటు ఉండవలసినదీ లేనిదీ ఇంకా నిర్ణయంకాలేదు.

మిలిటరీ ప్రదర్శనములో పాల్గొనునిమిత్తం భారత నౌకాదళానికి చెందిన "కృష్ణ" అను నౌక ప్రత్యేకముగా మద్రాసు వచ్చును. ఆవడి సెంట్ థామస్ మౌంట్‌లనుంచి మిలిటరీదళములు రాగలవు. ప్రదర్శనములో యూనివర్సిటీ ఆఫీసర్స్ ట్రెయినింగ్ కోర్, మలబారు స్పెషల్ పోలీసు, ఇండియన్ రెడ్‌క్రాస్, బాయ్ స్కౌట్స్, హిందూస్థాన్ స్కౌట్సు, కాథలిక్ ఫెడరేషన్ కూడా పాల్గొనును. తాంబరం, రెడ్‌హిల్స్‌నుంచి రాయల్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ దళములు పాల్గొనును.

ఈ ప్రదర్శనములు చూచుటకు ప్రముఖ పౌరులకు మద్రాసుప్రభుత్వం ఆహ్వానాలు పంపుచున్నది. వారినిమిత్తం మద్రాశిలా ప్రతిమసమీపంలో కొన్ని ఆసనములు ప్రత్యేకింపబడును. పత్రికావిలేఖరులకు లాడ్ గోవిందదాస్ చావడి ప్రత్యేకించబడింది.

మిలిటరీదళాలకు ఆగస్టు 15 వ తేదీని సెలవు ప్రకటించిరారు. కాని ఆరోజున ఎవరిస్థానములలో వారిని ఉత్సవము జరుపుకొనవచ్చునని మాత్రం అనుమతించినారు.

ఆంధ్రకాంగ్రెసు సంఘం

ఏనుగులు గుర్రాలతో ఊరేగింపు

మదరాసు ఆంధ్ర జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శిగారు యిట్లు వ్రాయుచున్నారు:

15 వ తేదీ 3 గం. వి. పి. హాలువద్ద 2 ఏనుగులు మోయునడువ, 30 జతల ఎడ్లు కట్టిన రథంపై భారతమాత పటము ఊరేగించబడును. జాతీయ పతాకములతో రథమలంకరించి, 101 మంది పురుషులు 50 మంది స్త్రీలు వాలంటీరులు కొందరు గుర్రాలపై పతాకములతోగూడ వెంటనడతురు. ఉత్సవం నాగేశ్వర ఘాటువందు నిలచి బహిరంగసభ జరుగును.

నిన్నజరిగిన కాంగ్రెసు సంఘసభలో రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయమని కోరుచు తీర్మానించబడెను.

స్థానిక సంస్థలు స్వాతంత్ర్యోత్సవం

ప్రభుత్వ ఉత్తర్వు

చెన్నపట్నం, ఆగస్టు 6: స్థానికశాఖ క్రింద ఉన్న సంస్థలు, పాఠశాలలు అన్నిటిపైనా త్రివర్ణ పతాకం ఎగురవేయ్య వలసిందిగా స్థానికశాఖా మాత్యులు కల్లూరు చంద్రమౌళిగారు ఉత్తర్వు జారీ చేయించారు. పిల్లలకు మిఠాయిలు గూడా పంచిపెట్టవలె నన్నారు.

సహకార శాఖ సంస్థలన్నిటిపైగూడా పట్టులేక పత్తితో తయారు చేయబడిన జాతీయ పతాకాన్ని ఎగురవెయ్య వలసిందని కోరారు.

ప్రైవేటు సంస్థల యజమానులకు ప్రభుత్వపు విన్నపం

మదరాసు, ఆగస్టు 5: ఆగస్టు, 15 16 వ తేదీలలో స్వాతంత్ర్య దినమును కొనియాడు సందర్భమున మిల్లుల యజమానులు, ప్లాంటర్లు యితర ప్రైవేటు కంపెనీల యజమానులు తమ పనివారికి వేతనముతోకూడిన సెలవు యిచ్చి తమతమ భవనాలకు దీపాల అలంకరణ మున్నను మార్గాలలో వైభవముగా ఉత్సవాలను జరపాలని కోరుచూ మదరాసు ప్రభుత్వం వారొక ప్రకటన ద్వారా విన్నవిస్తున్నారు.

ఆగస్టు 16 వ తేదీ పబ్లికు సెలవు

ఆగస్టు 16 వ తేదీ కూడా పబ్లికు సెలవుగ చట్టంక్రింద పబ్లికు సెలవు దినమని ప్రభుత్వంవారు ప్రకటించియున్నారు.

అనంతపురం మండలంలో స్వాతంత్ర్యోత్సవాలు

స్వాతంత్ర్య వీరుల స్మృతికి శిలాశాసనము

అనంతపురం జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు జిల్లాలోని కాంగ్రెసువారందరికీ గూడా 24 వ తేదీ రాత్రి 12 గంటలకు స్వాతంత్ర్య ప్రకటనోత్సవము గ్రామములందును, పట్టణములందును జరిపించ వలసిందిగా సర్క్యులరు జారీచేసినారు. 14 రాత్రి 12 గంటల తర్వాత 15 వ తారీఖు రాత్రి కూడా స్వాతంత్ర్య దీపావళి మహోత్సవము కనీసము 8 స్వాతంత్ర్య ప్రణితి దీపములను వెలిగించవలెనని కోరిరి. సభలూ, ఊరేగింపులు, ప్రభాత సంకీర్తనము, జెండా వందనములు చెయ్యవలెనని కోరిరి. ఆనాటిరాత్రి జిల్లాకాంగ్రెసు భవనము ముందు ఈ శిలాశాసనమును వేయించెదరు

శిలాశాసనము

"శ్రీ సర్వజిన్నామ సంవత్సర అధిక శ్రావణ బహుళ త్రయోదశి (క్రీ॥ శ॥ 1947 ఆగస్టు 14) గురువారం రాత్రి 12 గం. 9 ని. 57 సెకండ్లకు రాహుయుత వృషభలగ్నమున బ్రిటిషు ప్రభుత్వమునుండి భారత స్వాతంత్ర్యాధికార స్వీకరణ పుణ్యకాలమునకు మహాత్మా గాంధీగారి నాయకత్వమున కాంగ్రెసు ఆదేశములననుసరించి, స్వాతంత్ర్య సాధనోద్యమములో పాల్గొని జాతీయ స్వాతంత్ర్యగౌరవ ప్రతిష్ఠలకునై, సర్వ సమర్పణము చేసిన వీరులకు జేజేలొనర్చి వారి స్మారకచిహ్నముగా ప్రతిష్ఠింపబడిన శిలాశాసనము."

ఈ శిలాశాసనమును ప్రతిష్ఠించుటకు జిల్లా సంఘమువారు తీర్మానించి అనుమతి పూర్వమున ప్రతిష్ఠించు అధికారము అధ్యక్షులు శ్రీ కల్లూరు సుబ్బారావుగారికి ఇచ్చిరి.

గడియార గోపురస్థాపన

అనంతపుర పౌరులు జిల్లాజడ్జిగారి అధ్యక్షతన స్వాతంత్ర్యవీరుల స్మారకచిహ్నము అనంతపుర పట్టణమున రహదారిమధ్యమున 25 వేలు విలువచేయు గడియార గోపురమును స్థాపించుటకు తీర్మానించిరి.

దద్దుర్లు పూర్తిగా మానినవి

"గత సంవత్సరమంతా చర్మంపై దద్దుర్ల మూలంగా చాలా బాధపడ్డాను. ఎంతమందికి దేనిని వాడినా వాళ్ళు, మంట అధికమయేది. వాడ్లెర్మాను వాడింది లగాయతు చాలా గుణం కనిపించింది. ఒకటి రెండు సార్లు వాడగానే క్రమేణా దద్దుర్లు తగ్గి, ఇప్పటికి పూర్తిగా మాయమైనది."

మిసెస్ ఇ. ఎస్.

క్రీమ్ అయినా జిడ్డులేదు

జిడ్డులేని తెల్లటి వాడ్లెర్మా చర్మానికి తగలగానే, అందలి క్రిమినాశనాదులు రెండు చర్మం అడుగుకు దిగి, చర్మవ్యాధులకు మూలకారణమైన అనేక రకాల క్రిములను సంహరించి, చర్మాన్ని శుభ్రపరుస్తాయి. తీట తగ్గిపోతుంది. పుండు, మంట మాయమౌతుంది! ఎగ్జిమా, డెర్మాటిటిస్, దోబీస్ ఇచ్, పరుపులు, దద్దుర్లు, మొటిమలు, సామాన్యమైన సమస్త చర్మవ్యాధులు మాయమౌతాయి. వాడ్లెర్మా కొత్త ఆయిల్ - ఇన్ - వాటర్ ఎమల్షన్ విషపదార్థాలను తొగిస్తుంది గనుక, తిరిగి వ్యాధి సోకదు.

వైద్యులు పరిశోధించినది

చర్మవైద్యులు పరిశోధించినది వాడ్లెర్మా మరకలు పడదు. చర్మంపై వాడినట్లే కనిపించదు కాబట్టి ఎప్పుడైనా శరీరంలో ఏ భాగానికైనా వాడవచ్చును. మంచి కెమిస్టులవద్ద, డీలర్లవద్ద లభిస్తుంది.

సోల్ ఏజెంట్లు:
థామస్ కుక్ & సన్ లిమిటెడ్
డిస్ట్రిబ్యూటర్లు, పోస్టుబాక్సు 291,
హార్నిబీ రోడ్, బొంబాయి.



DOUBLE-ANTISEPTIC
Valderma
THE Non-Greasy BALM

క్రిక్కిరిసిన 4-వ వారము
సాగర్, మద్రాసు
శుక్ర, శని, ఆదివారములందు 3 ఆటలు, ఇతర రోజులలో 2 ఆటలు. సా॥ 6-15, రాత్రి 9-30 కు
క్రౌన్, మద్రాసులో
ప్రతిదినము 3 ఆటలు, మధ్యాహ్నం 3 గం॥ సాయంత్రం 6-15, రాత్రి 9-30 లకు.
శోభనాచలవారి
గొల్లభామ
సంగీతము, హాస్యములతో నిండిన అత్యాకర్షక మనోహరమైన చిత్రము.





విమాన ప్రమాణముతో సమానమైన సర్వీసును మేము చేయగలము

★

విమానముల యెలెక్ట్రికల్ యెక్విప్ మెంటు ప్రపంచములో శ్రేష్ఠమైనది. అది అటులనే వుండవలెను. — ఎందువల్లననగా మానవుల ప్రాణములు దానిపై ఆధారపడియున్నవి. మోటారు కారుల యెక్విప్ మెంటుకు గూడ మేమిట్టి సర్వీసునే చేయుదుము.

మా సర్వీసులో యీ క్రింపివి గలవు

లూకాస్ బ్యాటరీలు ★ సి. ఎ. వి. ప్యూయల్ ఇంజక్షన్ సిస్టములు ★ రోటాస్సు ఎయిర్ క్రాఫ్టు ఎక్విప్ మెంటు ★ క్లిప్లన్ ఎలెక్ట్రికల్ గారేజి ఎక్విప్ మెంటు ★ లువాక్సు షాక్ ఎబ్‌సార్బర్లు, డాంపర్లు.

LUCAS

లూకాస్ ఇండియన్ సర్వీస్ లిమిటెడ్

బొంబాయి : 15, న్యూ క్వీన్సు రోడ్డు, ఫోను. 23801
కలకత్తా : 48, వెలెస్లీ స్ట్రీటు, ఫోను. Cal. P. K 2576-7
మద్రాసు : పంబ్లాస్ రోడ్డు, పూంబుర్రోడ్డు, ఫోను. 86941



DJK 6208

ధరలు తగ్గించబడినవి:—

గత రెండేండ్లలో ముడిపదార్థముల విపరీత ఖరీదుల మూలముగా అన్ని ముఖ్యౌషధములకు సాధారణౌషధములకు పెంచబడిన ధరలు యీ మధ్యనే చాలవరకు తగ్గించబడినవి. కారిబాడి సరసకుమాత్రము తగ్గించబడలేదు. కనుక మా అభిమానులు, ప్రాత ఖాతాదారులు, స్టాకిస్టులు, ఇదివరకు వలెనే విరివిగా తమకు కావలసిన వస్తువులు తెప్పించుకొన గోరుచున్నాము. కేటలాగుకొరకు మా బ్రాంచీలకైనా, సోల్ ఏజంట్లకయినా వ్రాయండి—

సాధనౌషధాలయ.

ఉత్తమ

రక్తశుద్ధికరమైనది దిగో!



శారిబాదిసరస

సిఫిలిస్ (బొల్లి), గనేరియా, తెల్లకురుపు, వాతరోగము, కీళ్ళరోగము, తామర, గజ్జి, చిడుము, కుఱుపులు, మేహవ్రణములు, నారకురుపు, మొటిమలు, దురద, కరప్పాణి, రాచపుండు మొదలైనవాటి సూక్ష్మజీవులు, విషాలూ రక్తంలో వుంటవి. ఉత్తమరక్తశుద్ధికరముగా శారిబాదిసరస కొన్ని దశాబ్దాలుగా ప్రఖ్యాతివహించియున్నది. అదికాలేయ, పిత్తప్రవృత్తులకు చుఱుకుపుట్టించి, విషాలనూ, మలిన్యాలనూ రక్తంనుండి వెడలించి ఆరోగ్యకరమగు మంచి క్రొత్తరక్తను నిచ్చును. ఈ విధంగా ఈ వ్యాధులను మాన్పును.

మాణిక్యరస

బొల్లి సంబంధమైన వాటితో కలిగే దీర్ఘ చర్మవ్యాధులలోకు మాణిక్యరసమును శారిబాదిసరసతో చేర్చి సేవించిన శీఘ్రగతిని సంపూర్ణముగ ఆ వ్యాధులనుమాన్పును.

అధ్యక్షుడు: డాక్టర్ జోగేశచంద్రఘోష్, ఎం.ఎ., ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా), పూర్వము భగల్‌పూరు కాలేజిలో కెమిస్ట్రీ ప్రొఫెసరుగా వున్నారు.

సాధనౌషధాలయ

బ్రాంచీలు : ఏజన్సీలు — ఇండియాలోను, విదేశాలలోను అంతటా గలవు
బ్రాంచీలు : 17-ఏ, బ్రాడ్వే, మద్రాసు.
115, సంతపేట, మైసూరు.
సిల్వర్ జూబిలీ పార్కు రోడ్, బెంగుళూరు.
దక్షిణదేశ సంస్థానములకు, మద్రాసు రాష్ట్రమునకు సోల్ ఏజంట్లు :
శ్రీనివాస మెడికల్ అండ్ ప్యాన్సీ మార్టు,
రేపల్లె (గుంటూరు జిల్లా.)

నవశకంలో భారతీయులు చేయవలసిన కృషి

శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి ప్రకటన

వాల్తేరు, ఆగస్టు 5: ఆగస్టు 15 తేదీ స్వాతంత్ర్యదిన సందేశముగా ఆంధ్రవిశ్వవిద్యాలయ ఛాన్సెలరు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి రిట్లు ప్రకటించుచున్నారు.

భారతదేశ చరిత్రయందు అనేక శకపరంపరలు కన్పించుచున్నవి. ఆగస్టు 15 తేదీనాడు మరొక నూతన శకము ఆరంభమగుచున్నది. మన మిక పరాశ్రిత జాతిగ నుండము. అంతర్జాతీయ వ్యవహారములలో మనకొక ప్రత్యేక గౌరవస్థాన మేర్పడినది. స్వతంత్రజాతిగా తలయెత్తుకొని ప్రపంచములో తిరుగగలము. ధర్మచక్రము మన జాతీయపతాక చిహ్నము. ప్రపంచ చరిత్రలో విశుద్ధ పుణ్యపురుషుని జీవిత సందేశమును వెల్లడించునట్టి చిహ్నమీ ధర్మచక్రము.

ఈ నూతన శకోదయము కేవలము మంగళ గీతములతోగాని మంగళ హారతులతోగాని ప్రారంభమగుటలేదు. తీవ్ర మతకలహములతో ప్రజ్వలించిన మంటలలో మనదేశ సోదరులు ఆహుతియైనారు. హృదయ విదారకములైన ఆర్తనాదములు అనేక ప్రాంతములనుండి వినిపించుచున్నవి. మనము ఏదేశ వికమత్యమునకై కష్టించి కృషిచేసియుంటిమో అది నేడు బీభత్సమైనది. నేటి మన హిందూస్థానము రెక్కలువిరిచిన పక్షివలెనున్నది. వెనుకటికంటె నేటి హిందూస్థాన్ చిన్నదైనది. మన భవిష్యత్తు నాశరించిన కారుమబ్బులు కలవు-కేవలము తేజో మయంగా మన భవిష్యత్తు కన్పించుటలేదు. ఏ రోజున మనుసురుపట్టి తుపాను చెలరేగునో చెప్పజాలము. ఎటువంటి ప్రమాదములైనను మనము ధైర్యముగా ప్రతిఘటించవలెను. మనము గడించిన స్వాతంత్ర్యమును మనము నిలవ బెట్టుకోవలెను. మనము గడించిన స్వాతంత్ర్యము ద్రవ్య నిధివలె కాదు సుఖముగా బ్యాంకులో నిల్వ చేసికొని దాని మీద వచ్చే వడ్డీవల్ల జీవించ గలమని గుణించుటకు వీలైనదికాదు. స్వాతంత్ర్యము ఇది ఒక విధమైన జీవిత విధానము. ఈ నూతన చైతన్య వ్యాపారము అవిచ్ఛిన్నముగా సాగుచుండవలెను. అది ఎప్పుడు స్తంభించునో అప్పుడు మనలోని చైతన్య మంతరించును.

మనలో అంతర్గత శక్తి లేనియెడల మన జాతీయ పతాకము మన స్వాతంత్ర్యము, మన స్వతంత్ర పరిపాలన చట్టము, యివన్నియు కరిమింగిన వెలగపండువలె నిరర్థకము లగును. స్వతంత్రాధికార మనేది ఒకశక్తి. కాని, అట్టి శక్తిని ధర్మ నిర్వహణార్థమై పక్వినియోగము చేయని యెడల ఆశక్తి వ్యర్థమగును. ధర్మ సంస్థాపనకై వినియోగింపని యెడల ఒక విధమైన దాస్య శృంఖలములనుండి మరొక విధమైన దాస్య శృంఖలములలో తగుల్కొన గలము. కొత్త బానిసత్వము వెనుకటి దానికంటె అధ్వాన్నము కావచ్చును.

ఇంతవరకును, దేశములో శాంతి భద్రతలను కాపాడి పరరాజ్యభీతి లేకుండ దేశమును రక్షించగల సైనిక వ్యవహార భారము బ్రిటిషువారే వహించుచుండిరి. ఇకముందు యీ కార్యభారమంతయును మనదే. మనము తగినంత బలసంపత్తిని చేకూర్చుకొననియెడల, దేశమధ్యమందు అరాజకము ప్రబలును. పరరాజ్యాలు దండెత్తి రావచ్చును. కాబట్టి దేశరక్షణ మన ప్రథమ కర్తవ్యము.

స్వదేశరక్షణము స్వాభిమానముతో కూడిన స్వలాభవిషయము కాదు. ఇది ఊహాగానము కాదు. అఖిల ప్రపంచ రాజ్యాల అభయహస్తమువల్ల నే ఆత్మ దేశరక్షణకు స్థిరమైన బాధ్యతను మనము వహింపవలెను. అందుకొరకై కావలసిన అర్థబలము, ఆయుధబలము ఇతర సాధనసంపత్తి పారిశ్రామికవస్తు సంపత్తికూడ చేకూర్చవలసియున్నది. యుద్ధమునకు జాతి యావత్తు సంసిద్ధమై యుండవలెను. ప్రజానీక మంతయును యుద్ధసామర్థ్యము కలదై యుండవలెను. ప్రభుత్వవ్యవహార విధానమును కొనసాగించగల శక్తిసామర్థ్యములుండవలెను. ప్రభుత్వమునకొక విధానం లేక పోయినను లేకపోవచ్చును గాని, శక్తిసామర్థ్యములు మాత్రము లేకుండా ప్రభుత్వచక్రము సాగనేరదు. చెప్పగల్గినది తక్కువైన ప్పటికీ, చేయగల్గినది యెక్కువగా యుండవలెను.

హిందూసంఘము నందు రెండు పెద్దలోపములు కలవు. హిందూ సంఘములో ఐకమత్యంలేదు. బ్రాహ్మణులని యు నిషేదాభావము పాటింపబడుచున్నది. ఈ స్పృశ్యనిషేదభావములూడా తొలగిపోవలెను. మనము యీ విషేదములను స్వయంగా సకాలంలో తొలగింపనియెడల, తిరుగుబాటు మించిబద్దిచ్ఛిన్నము మన మీ దుస్థితిని తొలగించుకొనుటకు వ్యవధి లేని యుద్రవములు సంభవించగలవు.

మన దేశంలోని పార్టీలన్నింటిలో ప్రబలమైనది కాంగ్రెసుపార్టీ. కాని, యీ కాంగ్రెసుపార్టీ అసమ్మతోచరావస్థలో నున్నది. గాంధీమహాత్ముని తత్వమునకను, అత్యంత సహనానికి అంతర్జాతీయ దృష్టియుగల నెహ్రూ తత్వమునకును పొత్తు కలియదు. కాని, ఈ కాంగ్రెసుపార్టీలో చేరిన ప్రజానీకము ఉభయ సిద్ధాంతముల మధ్య ఊగులాడుచున్నది. భిన్నధర్మములతో చిత్తస్థంభోభమును పొందుచున్నది. భారతదేశము రెండు రాజ్యాలుగా చీలిపోవుటకు సమ్మతింపజాలననియు మిన్నువిరిగి మీదపడినప్పటికీ అట్టిది జరుగనీయననియు ప్రతిజ్ఞ చేసిన కాంగ్రెసు నాయకుడే యీ దేశవిభజనకు సమ్మతించెను. అట్టి విభజనను అడ్డగించగల శక్తి మనకు లేదు.

గతించినదానికి చింతించడం వృథా కాలయాపన. పూర్వగాథలను స్మరించి గుణపాఠములను మాత్రమే నేర్చుకోగలము కాని, మనము ప్రస్తుత పరిస్థితిని ఆధారముగా తీసికొని, అనంతర కర్తవ్యమునకు ఆయత్తముకావలెను మరొక ఆధారం మనకులేదు.

దేశమధ్యంలోను అన్యరాజ్యములవల్లను సంభవింపగల ఉపద్రవములు అనేకములుండును. కనుక, వీటి నెదుర్కొనుటకు మనలో అయికమత్యము, ఏర్పడాలి. అంతర్విభేదాలు తొలగిపోయి, క్రమశిక్షణలో కట్టుదిట్టంగా ఉండాలి. ఈ అంతర్విభేదాలు ఒక్కరోజులో పోయేవికావు కాని, వాటిని తొలగించుటకు మనము కృషి చేయనియెడల, మనమందరము కలిసి అధోగతి పాలయ్యెదము.

శాంతిభద్రతలే ప్రస్తుతము మన ముఖ్య లక్ష్యములు. పోలీసుశాఖయున్ను సైనిక శాఖయున్ను మనకు పట్టుగొమ్మలు. ఈ రెంటినీ అత్యంత సమర్థముగా చేయవలెను.

కాంగ్రెసుయొక్క పెద్దరికంలోను మతతత్వంలోను తగినమార్పులు జరిగేయెడల యీ దేశమును కష్టాలనుండి గట్టెక్కించగల సంస్థగా అవియుండగలదు. మరొక సంస్థకై మనము వెదకవలసిన పనిలేదు.

భారతదేశము నేడు స్వతంత్రరాజ్యం కనుక, స్వతంత్రప్రజల కుండవలసిన సుగుణ విశేషములను మనము అభ్యాసము చేసికోవలెను. ఎవరి బంధువర్గానికి వారు ఉద్యోగాలిచ్చుకొనడం, లంచగొండితనము, తనకింపయిన వేలోకమునకు ఉత్తమధర్మమని వాదించుటయును, పోవలెను ప్రత్యక్ష ప్రమాణములను అంగీకరించి న్యాయదృష్టితో వ్యవహరించాలి. అటువంటి న్యాయదృష్టి లేనిదే ఏ సంఘమున్నూ కర్మిల్లకూలదు ఇదియే మన పరిపాలనా ధర్మ సిద్ధాంతములై యుండవలెను.

కనుక, దీక్షాకంకణులై ముందంజ వేయవలెను. మహోన్నత శిఖరములకు మనము ఎక్కవలసియున్నది. కొండపై కెక్కుట కష్టము. మార్గమతి కర్కశము. కాని, ఆ శిఖరాగ్ర భాగములు దేదీప్యమానములు. ఆ ఉన్నతస్థానములకు మనము చేరవలెను-వేగముగా చేరవలెను.

పట్నవాసులకు మందలింపు

ఆహారస్థితిగూర్చి డా॥ రాజనుగారి ఉపన్యాసం

మదరాసు, ఆగస్టు 5: "పట్నవాసులు ఒక ఔన్సు బియ్యమేనా ఉత్పత్తిచేయరు. కాని బియ్యంరేషను 8 ఔన్సులకు తగ్గించగానే ప్రభుత్వాన్ని నిందించుచున్నారు. గ్రామవాసులు మాత్రం రాత్రింబవళ్లు కష్టపడి నిండుభోజనం బట్టా లేకుండా పట్నవాసులకోసం ధాన్యం పండిస్తున్నారు. తమ జీవితానికి మూలాధారం మీరానన్న కృషీవలులేయని పట్నవాసులు గుర్తింపగల్గితే, యీ ధాన్యం కొరత కొంత మేలు చేసినట్లే యెంచెదను."

అని డా॥ రాజనుగారు, ఆహారశాఖ మంత్రి, యువజన భారతీయసమితి వార్షికోత్సవమునందు (వరకువాకం) ఉపన్యసించుచు తెలిపిరి. స్వాతంత్ర్యం వచ్చేసరికి కరువు ఎదుర్కొంటున్నదనియు, ఆ విషయం గుర్తించి యెక్కువ పండించుటపై అందరు పాటుబడాలనియు తెలిపిరి.

కె. వెంకటస్వామి నాయుడుగారు స్వాగతోపన్యాసము నొసంగిరి. సభాధ్యక్షస్థానాలు ఆరవంలోనే జరిపించి మాతృభాష గౌరవం పునరుద్ధరించాలని డా॥ రాజనుగారు ముందుగ కోరిరి.

"ఆగస్టు 15 తేదీన గవర్నరు జనరలు నుండి దిగువ ఉద్యోగులందరుగూడ స్వతంత్రభారతదేశానికి భక్తి శ్రద్ధలు చూపు ప్రమాణం గైకొందురు. నూతనశకం ఆరంభమగును. మనదేశరక్షణకు యువకులంతా సైన్యంలోను నావికాదళంలోను చేరాలి. భారత భావిసౌభాగ్యం రక్షణ పూచీ అంతా మన చేతికివచ్చింది. ఇకముందు నిరుద్యోగమనస్య ఉండదు. ప్రతివాడు కష్టించి పనిచేయాలి.

"ఈ శుభోదయ సమయాన మనకు ధాన్యలేమి కరువు ఎదుర్కొనుచున్నది. అంకిమాత్రాన భయపడరాదు. తిండిలేక చచ్చినా స్వాతంత్ర్యదేశంలో చస్తూన్నామనే సంతోషంవుండాలి. ఇంతవరకు అన్నిదేశాలను చేయిచాచి ధాన్యాలకై అడుక్కుంటున్నాం. కాని స్వాతంత్ర్యం లేని భారతదేశానికి ఎవరిస్తారు. వారికి ధాన్యానికి బదులుగా మనం ఏం యివ్వగలము? కనుక మనకు శాపనిందంతా మనమే మండించుకోవాలి. ఇకముందు పైదేశాలను చేయిచాచి అడుగరాదని, కావలసిందంతా పండించుకోవాలని శపథంచేయాలి. మనలో మనకున్న జాతి మత కుల రంగు భేదాలన్ని పోగొట్టుకోవాలి. అందర్నీ ఒకేజాతిగా ప్రవర్తించి, మన బాధ్యత మనం నిర్వర్తించాలి" అని మంత్రిగారు హెచ్చరించిరి.

కార్మికశాఖ మారేసూచన

మద్రాసు, ఆగస్టు 7: ఆహారకార్మికశాఖలు రెంటినీ నిర్వహించటం ప్రస్తుత మంత్రి రాజకోగారికి కొంత కష్టంగా ఉంటున్నదనీ అందువల్ల కార్మికశాఖను మరొక మంత్రికి అప్పగింత పెడదామనీ ప్రధాని ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ శాఖను బహుశ రెవిన్యూమంత్రి కళా వెంకట్రావుగారికి గానీ, పరిశ్రమలమంత్రి సీతారామారెడ్డి గారికిగాని అప్పగించవచ్చునని తెలుస్తున్నది.

ఆహార కార్మికశాఖలు రెండూ పెద్దవి అనీ ప్రస్తుత పరిస్థితులలో ఆహారశాఖకు ప్రత్యేకమంత్రి ఉండాలనీ వీరుఅభిప్రాయపడుతున్నట్లు కూడా తెలుస్తున్నవి.

నాన్‌గజిటెడు ఆఫీసరులందరు అన్ని వూర్లలో పతాకోత్సవం జరిపి నూతన డొమీనియను ప్రభుత్వం యడల మదరాసు ప్రభుత్వం యడల భక్తి ప్రమాణం గైకొనవలెనని, రాష్ట్ర కార్యదర్శి ప్రకటించెను.

రాజకీయఖైదీల విడుదలవిషయం ఇంకా ఆలోచిస్తున్నారు. యావజ్జీవితశిక్షపడ్డ ఖైదీలు 10 ఏళ్లు శిక్ష అనుభవిస్తే వదిలేస్తారు. పదిఏళ్ల లోపునైతే ఏడాదికి ఒక మాసం చొప్పున శిక్షను తగ్గించెదరు.

జి. ఎ. రంగమన్నారు నాయుడుగారు, చింతాద్రిపేట దేవాలయముల ట్రస్టీ ఆగస్టు 15 వ తేదీన దేవాలయములందు ప్రత్యేకంగా పూజలు అర్చన చేయించమని ఉత్తరువుచేసిరి. రాష్ట్రమంతట దేవాలయములందు అట్లు చేయించమని హిం. ధ. బోర్డువారిని కోరిరి.

మదరాసు హార్బరులో పనివారందరికి నిండుజీతం మీద 15 వ తేదీ సెలవొసంగుటకు పోర్టు ట్రస్టు అధికారులు నిశ్చయించిరి. ఉదయం 8 గంటకు అధ్యక్షులు వెంకట్రామన్‌గారు జాతీయపతాకం ఎగురవేసుదురు. అది సర్వదా 24 గంటలు ఎగురునట్లు, రబ్బరుగొట్టాలద్వారా గాలి పంపు చేయుదురు. రాత్రి జండా కనబడునట్లు దీపాలంచబడును. హార్బరు భవనాలు దీపాలతో అలంకరింతురు.

పచ్చిఎరువు విత్తులకు బోనసు

పచ్చిఎరువులకై సాగు లాభదాయకంగాను, ప్రోత్సాహకరంగానుండుటకై బస్తాగింజలకు (160 పౌ) యిచ్చుధన సహాయం రూ 6-8-0 వరకు పెంచుటకు ప్రభుత్వంవారు నిశ్చయించినట్లు ప్రకటించిరి. అందుసగం (3-4-0) రయితులకు వ్యవసాయశాఖవారు మొదటిసారి విత్తులమ్మునపుడు వసూలు చేయబడును. మిగిలినది ఇండియా ప్రభుత్వంవారు రాష్ట్ర ప్రభుత్వంవారు చెరిసగం భరింతురు. ఇందుకు రూ 6,50,000 ఖర్చగును.

ఉ. వి. సహకార సంఘాల విచారణ సంఘ కార్యాలయం మదరాసులోనే యుండును.

ముస్లిములకు ఉద్యోగ ప్రాతినిధ్యం

ఉద్యోగాలందు, స్థానిక సంస్థలందు ముస్లిములకు ప్రస్తుతమిస్తున్న జనసంఖ్యకు మించిన ప్రాతినిధ్యం యికముందుకూడా ఉంచుకొని ప్రభుత్వంవారు ధరాసా యిచ్చినట్లు అబ్దులు హమీదుఖానుగారు ప్రకటించిరి. ఇది నిజంకాదని ప్రభుత్వంవారు ప్రకటిస్తున్నారు.

మదరాసు కార్పొరేషను ఎన్నికష్యూటివు ఇంజనీరు మీరానుగారు ప్రస్తుతం అమెరికాలో బ్రిడ్జి ఇంజనీరింగు శిక్షణ పొందుచున్నారు. వీరు యింకో నాల్గునెలలు హైదరాబాదు సమస్యలుగూడ తెలుసుకొని వచ్చుటకు మద్రాసు ప్రభుత్వంవారు అడగి రించిరి.

శ్రీ కె. బాలనారాయణరెడ్డి ఎం. ఎల్. ఎ., డి. కృష్ణరావుగారును సోమవారం నాడు ఆర్థికశాఖమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారిని దర్శించి, ప్రొద్దుటూరులో కాలేజి స్థాపించుట అవసరమని విన్నవించిరి. స్థానికంగా 2 లక్షలు వసూలుచేస్తే, తక్కిన సహాయం ప్రభుత్వంవారు చేయగలరని మంత్రిగారు తెలిపినట్లు తెలియుచున్నది

రాష్ట్రీయ ఆరోగ్యాధికారుల సభ

చెన్నరాష్ట్ర ఆరోగ్య శాఖోద్యోగుల సభ ఆగస్టు 30, 31 తేదీలందు, న్యూజియం థియేటరులో జరుగును. డా॥ పర్. ఎ. లక్ష్మణస్వామి ముదలియారుగారు అధ్యక్షత వహింతురు. గవర్నరుగారు ప్రారంభోపన్యాసము నొసంగుదురు.

23 గురు ఐ. సి. ఎస్. లు విరమిస్తారు

ఐ. సి. ఎస్. ఉద్యోగులు చెన్నరాష్ట్రంలో 41 గలరు. వీరిలో 20 మంది యూరోపియనులు 3 గురు దేశీయులు దేశ స్వాతంత్ర్య ప్రకటనానంతరం ఉద్యోగం నుండి విరమించి మిగిలినవారు క్రొత్తమంత్రులు ప్రకారం ఉంటారని తెలియుచున్నది. విరమించే దేశీయోద్యోగులు పింఛను వయస్సు వచ్చినందున విరమిస్తున్నారు. వారిలో డా॥ ఎస్. వి. రామమూర్తిగారొకరు. వీరు యీ నెలాఖరన జనీవాలో జరుగు ప్రపంచ ఆహారసభకు ఇండియా ప్రతినిధిగా వెళ్లి, తరువాత సెలవుపైకొని, నవంబరు నుండి పింఛను తీసుకుంటారు. తరువాత ఆంధ్రరాష్ట్ర రాజకీయాలలో చేరవచ్చు.

ప్రభుత్వోద్యోగులకు బోనసు?

ప్రభుత్వోద్యోగులకు బోనసు యిచ్చుటగూర్చి నేడు (6 తేదీ) మంత్రివర్గ సమాలోచన సభలో నిర్ణయింతురు. నాను గజిటెడు ఉద్యోగులందరికి రూ 20 లకు తగ్గకుండా రూ 150 మించకుండా ఒకనెల జీతం బోనసు యిచ్చినచో ఎంతగునని లెక్కలు వేసిరి. అనగా రూ 20 లోపు జీతగాండ్రందరికి రూ 20 తక్కువకాకుండాను, రూ 150 మించిన ఎస్. జి. ఒ. ఉద్యోగులకు గూడ 150 మాత్రమే యివ్వదలచిరి. అలా యిచ్చినా సుమారుగా రూ 62 లక్షలు, నాఖరు బృందానికి రూ 21 లక్షలగునని తెలియుచున్నది.

ఉపాధ్యాయులకు ప్రావిడెంటు ఫండు

విద్యాసంస్థలందు పింఛనులేని ఉపాధ్యాయులకు కొన్నింట ప్రావిడెంటుఫండు యేర్పాటులు లేవని ప్రభుత్వంవారు తెలిసింది. అన్నికాశాలలు పాఠశాలలందు ప్రావిడెంటు ఫండు ఏర్పాటులు వుండితీరాలని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

ఆహారం కొరత

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భమున 2 ఔన్సుల రేషన్ అధికంగా యిచ్చినా రాష్ట్రమింత్రానికి 8000 టన్నులగును కావున, ప్రభుత్వం వారట్టి తలంపు వదలుకొనిరని తెలియుచున్నది. మామూలు రేషన్ యిచ్చుటకే కొన్ని జిల్లాలలో బియ్యం నిలవా సరకు తగ్గిహాయినందున, రేషన్ యేర్పాటులు భగ్నమగునేమోయనికూడా అధికారులు భయపడుచున్నారు.

మిరాయికి 3 లక్షలు

స్వాతంత్ర్య దినంనాడు ఎలిమెంటరీ పాఠశాలలందేగాక హైస్కూల్సులో గూడ మిఠాయి పంచుటకు ప్రభుత్వంవారు ఏర్పాటుచేసిరి. ఇందుకు రూ 3 లక్షలు ఖర్చగును.

15 తేదీ త్రాగుడుండదు

ఆగస్టు 15 వ తేదీన రాష్ట్రంలో ఏ వూరులోనుగూడ కల్లు సారాయిలు విక్రయింపరాదని ప్రభుత్వంవారు ఉత్తరువు చేయదలచిరి.

గాంధి ప్రార్థన రేడియో ప్రసారం

ఆల్ ఇండియా రేడియోవారు, ప్రప్రథమంగా గాంధి మహాత్ముని ప్రార్థనోపన్యాసం 15 వ తేదీ ఉదయం రేడియోద్వారా ఇండియాఅంతట ప్రసారంచేయుదురు. ఇదిగాక తే 15, 16, 17 మూడు రోజులు లింకు కార్యక్రమం మదరాసు తిరుచునాపల్లి డిల్లీ రేడియో కార్యాలయాలు యేర్పాటుచేసినవి. 14 తేదీరాత్రి రాజ్యాంగపరిషత్తు సభయందు అధికార స్వీకారం, ప్రమాణస్వీకారం అన్ని రిపోర్టు అన్ని రాష్ట్రాలలో వినబడేట్లు చేస్తారు..

15 తేదీ 1-35 గం. డా॥ రాజేంద్ర ప్రసాదుగారు హిందీలో ఉపన్యసిస్తారు. రాత్రి 8-30 గం. సరోజిని దేవి ప్రత్యేకంగా వ్రాసిన ఇంగ్లీషు గీతం పాడును. రాత్రి పటేలు నెహ్రూలు ఇంగ్లీషులోను, ఆజాదుగారు హిందీలో ఉపన్యసిస్తారు.

మదరాసు రేడియో యందు 16 ఉదయం కవుల మహోదయం కార్యక్రమం ఉండును. శ్రీ విక్రమదేవ వర్మగారు (జయపుర మహారాజు) విశ్వనాథ వారు, కాటూరువారు, జోషువా, శ్రీశ్రీ మున్నగువారు పాల్గొందురు. ఇంగక ప్రసిద్ధ గాయకమణుల పాటలుండును.

పార్కులో మూడు రోజులు రేడియోలు ఎక్కువకాలం తెరచి యుంచబడును.

ఆర్థిక నిపుణుల ఉపసంఘ సభ

మదరాసు, ఆగస్టు 5: కేంద్రప్రభుత్వానికి రాష్ట్రీయ ప్రభుత్వానికి యెట్టి ద్రవ్యాధారములు విభజించుకోవలెననట గూర్చి చర్చించుటకుఆర్థిక నిపుణులసంఘ సమావేశ మెనకటిఆగస్టు 11వతేదీ మధ్యాహ్నం 3గంటలకు సెక్రటేరియటులో జరుగును. ఈకమిటీలో శ్రీయుతులు టి. ఏ. రామలింగచెట్టియార్, సి. ఆర్. శ్రీనివాసన్, టి. టి. కృష్ణమాచారి, ప్రొ. టి. కె. కోలస్వామి అయ్యర్, తెన్నేటి విశ్వనాథం, మహ్మద్ ఇస్మైల్, మసూద్, డా॥ అళగప్ప చెట్టి, సి. శేషాచలంగార్లు సభ్యులైయున్నారు.

అ. భా. పోస్టు జమానుల సభ

ఢిల్లీలో 10 వ తేదీ జరుగు పై సభకు దక్షిణరాష్ట్ర పోస్టులను ఆర్. ఎం. ఎస్. యూనియను సభలో యీ దిగువ నల్గురు ప్రతినిధులుగా ఎన్నుకొనబడిరి:-టి. ఎస్. రామానుజం, సి. పద్మనాభం, పి. ఎం. కృష్ణను, కె. వేణుగోపాలంగార్లు.

ఉరవకొండ యిబ్బందులు

అనంతపురంజిల్లా కాంగ్రెసు సంయుక్తకార్యదర్శి బుక్కిట బసప్పగారు, ఉరవకొండ టవునుకాంగ్రెసు కార్యదర్శి జె. రామలింగయ్యగారును, మంత్రులు సీతారామరెడ్డి, కూర్మయ్య, కె. చంద్రమౌళి, కళా జ. కట్రావుగార్లను చూచి, ఉరవకొండలో చేనేత పనివారికి నూలు కోటా చాలవలసిలేదని, హరిజనులకు యిళ్లిప్పించాలని, నీటివసతి ఏర్పాటుచేయాలని, రైతులకు పనిముట్లు విరివిగా యిప్పించి, తుంగభద్ర మాత్రమే కాక యితర ఇరిగేషను స్కీములు తలపెట్టాలనియు కోరిరి.

ఉద్యోగుల మార్పు

న్యా॥ బయర్సుగారిని ఐ. సి. ఎస్. నుండి విడుదలచేయుమ గవర్నరు జనరలుగారు ఉత్తరువు చేసిరి.

కె. రఘురామయ్యగారు, న్యాయశాఖ కార్యదర్శిగా తాత్కాలికంగా నియమింపబడిరి.

పంచాయతీలు

పంచాయతీల పనులు అధికారాలు గూర్చి విచారింప నియమింపబడిన మంత్రివర్గ ఉపసంఘం నేడు గౌ॥ కె. చంద్రమౌళిగారి అధ్యక్షతన సమావేశమై కొన్ని నిర్ణయాలు చేసెను. 8 వ తేదీన వేరొక సారి సమావేశమయి స్థిరమగు నిర్ణయములు గావింతురు.

తెన్నేటి గ్రీనుగారు, మెల్బోర్నుకు (ఆస్ట్రేలియా) హైడ్రోగ్రాఫికు ఇంజనీరు సిమ్లాలో కేంద్ర ఇరిగేషను బోర్డుసభకు హాజరయినవారు మదరాసువచ్చి పూండిలోని ఇరిగేషను పరిశోధనాలయం చూచిరి.

దొంగతనం చేసినందుకు ఖైదు

చెన్నపురి, ఆగస్టు 5: గత ఏప్రిల్ 25 వ తేదీని సౌకారుపేటలో ఒక యింటిలో ఒప్రట్రంకుపెట్టెను దొంగలించినాడనే నేరంకింద భూలోకనాయకుడు అనువానిని నేడు మద్రాసుహైకోర్టులో 'జస్టిస్ కృష్ణస్వామి, 4 సంవత్సరాలు కఠిన శిక్ష విధించుమా ఆతరువాత 3 సంవత్సరాలవరకూ తన నివాసస్థానమును పోలీసువారికి ఎరుకపరుచుచూ ఉండవలెనని ఉత్తరువుచేసిరి. ముద్దాయి ఇదివరలో కొన్ని పర్యాయములదొంగతనాలకు శిక్షలు పొందినాడు, ఇప్పుడతడు తన నేరమును అంగీకరించినాడు.

గత జూన్ 2 వ తేదీని గోపాలపురంలో ఒకయింటిలో దొంగతనం చేసినాడని పొట్టగాడు అను మూరుగేశన్‌కు నేడు హైకోర్టులో జస్టిస్ కృష్ణస్వామి మూడు సంవత్సరాలవరకూ కఠిన శిక్షవిధించి, ఆతరువాత మూడు సంవత్సరాలవరకూ తన నివాసస్థానమును పోలీసులకు ఎరుకపరుచుచుండవలెనని ఉత్తరువుచేసిరి. ముద్దాయికతనినేరమును అంగీకరించాడు.

వేరుశనగ యెరువులు

వర్తకులు వేరుశనగ ఎరువులు పెట్టుట త్వరగ యిప్పించాలని ఆంధ్రవాణిజ్య సంఘంవారు ఇండియా ప్రభుత్వంవారికి తంతిసంపిరి. మే మాసమునందే వివిధ దేశాలకు ఎరువుతిరోటాలు ప్రభుత్వంవారు నిర్ణయించి, పెర్మిటులు యింకా ఇవ్వనందున విదేశాలందు కొనేవారు కంట్రాక్టులు రద్దు చేయుదురని వారు తెలిపిరి.

ప్రకటన

కృష్ణా జిల్లా-గన్నవరం తాలూకా జమీ వేల్పూరులో ఎలిమెంటరీస్కూలు టీచరుగా పనిచేయుచున్నటు వంటిన్ని మా కంపెనీలో నెం. 34276 రు గల పట్టాను పొందినటు వంటిన్ని, చింతలపాటి వెంకటేశ్వర్లుగారు, తమ కొసగబడిన పట్టా పోయినదనియు, డూప్లికేటు పట్టాను జారీ చేయుమనియూ కోరుచున్నారు. యీ తేదిలగాయతు నెలదినములలోపుగా, యిందు విషయమై ఎవరికైనా ఆక్షేపణ లున్నయెడల మాకు తెలియజేయగోరెదము. లేనియెడల, వారికి డూప్లికేటు పట్టా జారీచేసుబడును.

ఇట్లు,
ఘూర్జటి సుబ్రహ్మణ్యం,
కార్యదర్శి,
ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెని, లిమిటెడ్!
30-7-47. మచిలీపట్టణము

Edited Printed & Published by
S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No, 7, Thambu Chetty St. Madras